నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 28-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 172 పేజీలు:6 వెల: రూ.1/-

ఓణీల వేడుకకు హాజరైన నేతలు

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 27 (నేటినిజం ప్రతినిధి) : పాల్వంచ రూరల్ మండలం పాత సురారం గ్రామంలో మార్గం శ్రీనివాస్-ఉమాదేవిల కుమార్తెలు అక్షయ-శరణ్య-లాస్యల ఓణీల అలంకరణ వేడుకకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, వనమా రాఘవ, గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు మేకల మల్లిబాబు, కురాకుల నాగభూషణం సతీమణి కురాకుల యాదమ్మ, కోడలు లక్ష్మి,జెడ్పీటిసి బరపాటి వాసు,గొర్రెల మేకలపెంపకందారుల సంఘం(జి.యమ్.పి.యస్) జిల్లానాయకుడు కొండబోయిన వెంకటేశ్వర్లు, డివైయఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,సీపీఎం పాల్వంచ పట్టణ కార్యదర్శి దొడ్డ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై విచారణ మూడు వారాల పాటు వాయిదా

- సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉల్లఘించి... తనని విచారిస్తున్నారు

-పిటిషన్‌లో కోరిన కవిత

న్యూఢిల్లీ మార్చ్ 27 ;ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. సాక్షిగా పిలిచిన మహిళను తమ ఇంటి వద్ద లేదా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని పిటిషన్‌లో కవిత కోరారు. సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉల్లఘించి... తనని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారిస్తున్నారని కవిత పేర్కొన్నారు. విచారణ సందర్భంగా... ఈడీ అధికారులు మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. గతంలో పలు ఉదాహరణలు ఉన్నాయని కవిత తెలిపారు. ఈడీ అధికారులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురి చేసిందని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈడీ అధికారులు కొంత మంది నిందితుల పట్ల ప్రవర్తించిన తీరు తనని ఆందోళనకు, భయానికి గురి చేస్తోందని తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో, సీసీ టీవీ కెమెరాల నిఘాల్లోనే విచారణ చేపట్టేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కవిత దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ అజయ్ రాస్తోగి, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం పై విచారణ చేపట్టింది.

మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో దాఖలు చేసిన నళినీ చిదంబరం పిటిషన్‌కు సుప్రీంకోర్టు ట్యాగ్ చేసింది. కవిత తన పిటిషన్‌లో సరికొత్త అభ్యర్థన చేశారు. మద్యం పాలసీ కేసు విచారణ కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రమ్ చౌధురి కవిత తరఫున వాదనలు వినిపించారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఒక మహిళగా తనకు ఉన్న హక్కులను ఈడీ కాలరాస్తోందంటూ సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు.

వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ తనకు పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం జారీచేసిన నోటీసులు సీఆర్‌పీసీ సెక్షన్ 160కి విరుద్ధంగా ఉన్నాయని, వాంగ్మూలం నమోదు చేసేప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రీకరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కవిత ఆ పిటిషన్‌లో కోరారు. తన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, జారీ చేసిన జప్తు నోటీసులను రద్దు చేయడంతో పాటు.. ఫోన్‌ను సీజ్ చేయడం చెల్లదని ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌ను నళినీ చిదంబరం వర్సెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుకు జత చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేదిల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. తొలుత శుక్రవారం విచారణ జరుపుతామని చెప్పినా.. ఆ తర్వాత తదుపరి విచారణ తేదీని 27గా ప్రకటించింది. కాగా.. కవిత ఇప్పటికే ఈడీ ఎదుట మూడుసార్లు హాజరై.. తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.

అక్కడకు పోయి చూస్తే కండ్లకు నీళ్లచ్చినయ్.. గుండె సంతోషంతో నిండిపోయింది : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): దళితబంధు పథకంలో రైస్‌మిల్‌ను ఏర్పాటు చేసుకొని.. పలువురికి ఉపాధి కల్పించడాన్ని చూస్తే గుండె సంతోషంతో నిండిపోయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'కేసీఆర్ ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఉద్యమం సమయంలో అన్నం తిన్నమో, అటుకులు బుక్కినమో ఏం చేసినమో చేసినం గానీ.. మొత్తానికి అనుకున్న లక్ష్యం సాధించేదాక.. ఉద్యమ వ్యతిరేకులుగా ఉన్న కాంగ్రెస్, ఆనాడు ఉన్న పార్టీలకు వాటన్నింటికి పోరాటం చేసి ఫలితం సాధించామంటే దానికి ప్రధాన కారణం దానికి గులాబీ దండు కమిట్‌మెంట్ అని కేసీఆర్ చెబుతారు. ఆ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించినం దుకు ధన్యవాదాలు' తెలిపారు.

'ఇక్కడికి వచ్చే ముందు సంతోషం అనుభవించే సందర్భం ఎదురైంది. కుంభాల మల్లారెడ్డి ఒక మంచి పని చేసి వాళ్ల ఊరికి పిలిచిండు. కేసీఆర్ దళితబంధు విప్లవాత్మకమైన పథకం తీసుకువచ్చిన విషయం తెలిసిందే. మొదటి విడతగా ప్రతి నియోజక వర్గానికి 100 యూనిట్లు, హుజూరాబాద్ నియోజకవర్గానికి పైలెట్ నియోజకవర్గంగా 18వేల యూనిట్లు ప్రకటించి ఇప్పటికే దాదాపు 38వేల యూనిట్లు రూ.4వేలకోట్లు దళితబంధు కింద విడుదల చేశాం. సిరిసిల్లలో అమలు చేసే సమయంలో దళిత బంధు అంటే కార్లు కొనుడు, టాక్సీలు నడుపుడు కాదు రూ.10లక్షల ఇస్తే వాటిని పదింతలు చేసే సత్తా మాకు ఒందని చూపే సోదరులను పట్టుకోవాలని అనుకున్నాం.ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో విజయ్‌కుమార్, దప్పుల లింగయ్య, సుదమల్ల రాజేశ్వరి రూ.30లక్షలతో బ్యాంకు లోను తీసుకొని.. ప్రభుత్వం ద్వారా సబ్సిడీలతో రూ.3కోట్లతో అద్భుతమైన రైస్‌మిల్‌ను కట్టి ఇవాళ నాతోని ప్రారంభింపజేశారు. సంతోషం ఎక్కడ అనిపించిందంటే ఆ రైస్ మిల్‌కు నేనే భూమి పూజ చేశాను. ఇవాళ ప్రారంభోత్సవం చేసే అదృష్టం, భాగ్యంనాకే దక్కింది. అక్కడకు పోయి చూసి కండ్లకు నీళ్లచ్చినయ్. గుండె సంతోషంతో నిండిపోయింది. ఎందుకంటే దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు అంటే వారికి అయాచితంగా సాయం చేస్తున్నట్లు, చాతకాని వాళ్లకు ఉదారంగా ఇస్తున్నట్లు బిల్డప్‌లు ఇచ్చిన ప్రభుత్వాలను చూశాం. వాళ్లు కూడా సంపద సృష్టించి సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడి.. ఇతరులకు ఉపాధి కల్పించే సత్తా ఉన్నదని అక్కడ కు పోయినప్పుడు గర్వంగా, గొప్పగా అనిపించింది' అన్నారు.

ఇతర రాష్ట్రాల బిడ్డలను కడుపులో పెట్టుకుంటున్నం..

'రైస్‌మిల్‌ను ప్రారంభించే సమయంలో బిహార్ యువకుడు కనిపించాడు. ఇక్కడ ఏం చేస్తున్నావని అడిగితే రైస్ మిల్ ప్రారంభంతో ఇక్కడకు 12 మంది బిహార్‌నుంచి వచ్చారని చెప్పాడు. 12 మంది బిహార్ నుంచి వచ్చి పని చేసుకుంటున్నాం. నేను ఆపరేటర్ పని చేసుకుంటున్న. నా కింద హమాలీలు, ఇతర సిబ్బంది 12 మంది పని చేస్తున్నారని ఆ తమ్ముడు చెబితే.. ఇవాళ తెలంగాణ.. రాష్ట్ర బిడ్డలకు బువ్వపెట్టుడు కాదు ఎక్కడో ఉండే.. ఉత్తరప్రదేశ్, బిహార్ బిడ్డలను కడుపులో పెట్టుకొని బువ్వపెడుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. దేశానికి తొవ్వ చూపుతున్న రాష్ట్రం తెలంగాణ గర్వంగా అనిపించింది. ఇలాంటి ఉదాంతాలు చాలా అరుదుగా మనకు ఎదురుపడుతాయ్. దుమాల నుంచి వస్తున్న సమయంలో సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మార్గంలో వస్తున్న సమయంలో కలెక్టర్ చెప్పారు.

డీజీపీ ఆఫీస్‌లో అధికారులు, ఉద్యోగుల కోసం ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, మార్చి 27:డీజీపీ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డీజీపీ అంజనీ కుమార్ ఇవాళ తన చేతుల మీదుగా ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వాసవీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి అడిషనల్ డీజీ అభిలాష బిస్ట్, డీఐజీ రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ వైద్య శిబిరానికి డీజీపీ కార్యాలయం, ఇంటెలిజెన్స్, సీఐడీ, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్, కమ్యూనికేషన్స్ తదితర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీపీ మాట్లాడుతూ.. ప్రజలకు ఉత్తమ సేవలంచించాంటే ఉద్యోగులు, అధికారులకు మెరుగైన ఆరోగ్యం కూడా ప్రధానమని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డీజీపీ కార్యాలయంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడంపట్ల వాసవి హాస్పిటల్ యాజమాన్యాన్ని డీజీపీ అంజనీ కుమార్ అభినందించారు. రాయల్ పెర్ల్ స్కూల్ ఇన్‌స్టిట్యూట్ వాసవి హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగే ఈ రెండు రోజుల వైద్య శిబిరంలో 11 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వాసవి హాస్పిటల్ వైద్యులు నారాయణ జానకి రామ్, శిల్పి భాటియా శర్మ, అవినాష్, శివ కుమార్, భవ్య, సీమలతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

గులాబీ జెండా అంటేనే విపక్షాల గుండెల్లో గుబులు: మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 27: బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పార్టీ క్యాడర్‌కు, లీడర్లకు పిలుపునిచ్చారు. గులాబీ జెండా అంటేనే విపక్షాల గుండెల్లో గుబులు రేకిత్తించేలా ముందుకు సాగాలాని గులాబీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని బీబీనగర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి, గోలి ప్రణీతా పింగళ్ రెడ్డి, యంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను చూసి వెూదీ డ గ్యాంగ్‌కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఎమ్మెల్సీ కవితపై కేసులు పెట్టి, మంత్రి కేటీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రతి ఒక్కరికీ వివరించాలని మంత్రి కోరారు. 'గులాబీ పార్టీ లేకుంటే వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ వచ్చి ఉండేదా..? వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం అమలులోకి వచ్చేదా..? కళ్యాణాలక్ష్మి/షాదీ ముబారక్‌ల పేరుతో ఇంతటి పారదర్శకంగా అడపిల్లల పెండ్లిళ్లకు ఆర్థిక సాయం అందేదా..? నల్లాల దగ్గర ఎలాంటి గలాటా లేకుండా మిషన్ భగీరథ నీళ్లు అందేవా..?' అని మంత్రి ప్రశ్నించారు.

పార్టీని పటిష్టం చేసుకోవడానికి గ్రామ సభలతో సరిసమానంగా పార్టీ సమావేశాలు నిర్వహించాలని, అలా నిర్వహించగలిగినప్పుడే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి వెళ్తాయని మంత్రి అన్నారు. అందుకే ఆత్మీయ సదస్సు లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులు ఇచ్చే సందేశం ప్రజల్లోకి చేరేలా గులాబీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

దళితబంధు యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం,మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): దళిత బంధు యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ, యూనిట్ల రెండోవిడత వాయిదా మంజూరు, గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణకు నైపుణ్య శిక్షణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దళిత బంధు పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టిన చింతకాని మండలంలో 3,462 మంది లబ్ధిదారులకుగాను3,385మంది లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసామన్నారు.యూనిట్ల నిర్వహణకు ఆయా శాఖలచే నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.యూనిట్లను స్వయంగా లబ్ధిదారులే నిర్వహించాలని, లీజుకు ఇవ్వడం తదితరాలతో అంతగా లాభం ఉండదని, పథకలక్ష్యం నెరవేరదని ఆయన అన్నారు. గ్రౌండింగ్ అయిన ప్రతి యూనిట్ పై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని,దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.లీజుకు ఇచ్చిన యూనిట్లను స్వాధీనం చేసుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అవసరమైతే ఇంకనూ శిక్షణ ఇచ్చుటకు చర్యలు చేపట్టాలని అన్నారు.జేసిబి,అజాక్,హార్వెస్టర్ ల డ్రైవింగ్, నిర్వహణపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.అధికారులు అద్దె వాహనాలు తీసుకునేప్పుడు,దళితబంధు యూనిట్ల క్రింద మంజూరైన వాహనాలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు.వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు దళితబంధు క్రింద మంజూరైన జేసిబి యూనిట్ల జాబితా, వివరాలు ఇచ్చి, చేపట్టే పనుల్లో వినియోగించే విధంగా చూడాలన్నారు.కిరాణా షాపులు బిల్లుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు.పేపర్ ప్లేట్, గ్లాసుల యూనిట్లను ప్రోత్సాహించాలన్నారు. మొదటి యూనిట్ సక్రమ నిర్వహణ చేపట్టి, లాభదాయకంగా ఉండి,అభివృద్ధి చెందుతున్న వారికి రెండో యూనిట్ మంజూరు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇంకనూ గ్రౌండింగ్ కు ఉన్న మిగులు యూనిట్లపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు.యూనిట్ల నిర్వహణపై సర్పంచులు,దళిత బంధు కమిటీని బాధ్యులను చేయాలని,దుర్వినియోగం చేసిన గ్రామంలో ఇకముందు యూనిట్ల మంజూరులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, శిక్షణాసహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నిజామాబాద్, మార్చి 27:: చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన బెస్త ప్రవీణ్ వయసు (25) ఆదివారం సాయంత్రం ఊర చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. తెప్పపై కూర్చొని వలవేస్తుండగా ప్రమాదవశాత్తు తెప్ప పై నుండి చెరువులో పడడంతో చేతులకు, కాళ్లకు వల చుట్టుకోవడంతో ఈదడానికి అవకాశంలేక నీటమునిగి మృతి చెందాడు. తల్లి దేవవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

వాస్తవాలను వక్రీకరించడం కేంద్ర హోంమంత్రి స్థాయికి తగదు: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సాయుధ పోరాటంలో పాలుపంచుకున్న మహారాష్ట్ర వాసులను ఎందుకు గుర్తించలేదని కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. వాస్తవాలను వక్రీకరించడం కేంద్ర హోంమంత్రి స్థాయికి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో దళితబంధు పథకంలో భాగంగా మంజూరైన రైస్ మిల్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. లబ్ధిదారులను రైస్ మిల్ యూనిట్ స్థాపన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనతరం మాట్లాడుతూ.. రైస్‌మిల్‌ను స్థాపించాలనుకోవడం గొప్పనిర్ణయమన్నారు. రైస్‌మిల్ యూనిట్ విజయవంతంగా నడవాలని, రాష్ట్రం మొత్తానికి ఇది ఆదర్శంగా నిలవాలని చెప్పారు. మిగతా లబ్ధిదారులకు కేస్ స్టడీగా మారాలని ఆకాంక్షించారు.

సాయుధ పోరాటంలో పాలుపంచుకున్న మహారాష్ట్ర వాసులను ఎందుకు గుర్తించలేదని కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్సంగా జరిపామన్నారు. విమోచన దినంగా ఎందుకు జరపట్లేదని కొందరు అడుగుతున్నారని.. ఆగస్టు 15ను స్వాతంత్ర దినోత్సవంగా ఎందుకు జరుపుకుంటున్నామని ప్రశ్నించారు. త్యాగాలు, పోరాటాలను గౌరవప్రదంగా స్మరించుకోవడం ముఖ్యమని సూచించారు. పాత ఖైదీగా వ్యవహరించడం మాని.. భవిష్యత్ నిర్మాణంపై దృష్టి పెట్టాలని హితవుపలికారు.

అనంతరం మంత్రి కేటీఆర్ సిరిసిల్ల పట్టణంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ ఆవార్డుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచిన 27 గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానోత్సవం చేస్తారు.

ప్రయాణికుల అందుబాటులోకి ఏసీ స్లీపర్ బస్సులు

హైదరాబాద్ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ టీఎస్ఆర్టీసీ తొలిసారిగా ప్రయాణికుల కోసం ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రైవేటు బస్సులకు దీటుగా ఆధునిక హంగులతో కూడిన 16 ఏసీ స్లీపర్ కోచ్ బస్సులను ప్రవేశపెట్టింది. ఈ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా (నామకరణం చేసింది. సోమవారం ఈ కొత్త బస్సులను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరుల సమక్షంలో ఈ బస్సును టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

కర్ణాటకలోని బెంగళూరు, హుబ్బళ్లి; ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, తిరుపతి; తమిళనాడులోని చెన్నై తదితర ప్రధాన మార్గాల్లో నూతన ఏసీ స్లీపర్ బస్సులను టీఎస్ఆర్టీసీ నడపనుంది. 12 మీటర్ల పొడవు గల ఏసీ స్లీపర్ బస్సుల్లో లోయర్ 15, అప్పర్ 15తో మొత్తం 30 బెర్తులు ఉంటాయి. ఈ బస్సుల్లో ఉచిత వై-ఫై సదుపాయం అందుబాటులో ఉంది. మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు ప్రతి బెర్త్ వద్ద రీడింగ్ ల్యాంప్ ఉంటుంది. ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యూరిటీ కెమెరాలతో పాటు రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా సైతం అందుబాటులో ఉంది.

అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం (ఎఫ్‌డీఏఎస్) ఏర్పాటు చేశారు. బస్సులో మంటలు చెలరేగితే వెంటనే ఇది అప్రమత్తం చేస్తుంది.ఇక ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా ఉంది. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు గాను ఆర్టీసీ ఇటీవలే 630 కొత్త సూపర్ లగ్జరీ బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 8 బస్సులను, నాన్ ఏసీ స్లీపర్ 4 బస్సులను ప్రవేశపెట్టింది.నూతనంగా ప్రారంభించిన ఈ బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు.

ఈ లహరి బస్సుల్లో టికెట్ ధరలు ఇలా ఉన్నాయి..

-మియాపూర్-బెంగళూరు- రూ.1630,× ఎంజీబీఎస్-బెంగళూరు- రూ.1580,× మియాపూర్-హుబ్బళ్లి- రూ.1510,× ఎంజీబీఎస్-హుబ్బళ్లి- రూ.1460,× బీహెచ్ఈఎల్-విశాఖపట్నం- రూ.1920,× ఎంజీబీఎస్-విశాఖపట్నం- రూ.1860,× బీహెచ్ఈఎల్-తిరుపతి- రూ.1750,× ఎంజీబీఎస్-తిరుపతి- రూ.1690,× బీహెచ్ఈఎల్-చెన్నై- రూ.1910,× ఎంజీబీఎస్-చెన్నై- రూ.1860.లహరి బస్సుల్లో టికెట్ ధరలు ఇలా ఉండగా.. టీఎస్ఆర్టీసీ ఒక శుభవార్త చెప్పింది. ప్రారంభోత్సవం సందర్భంగా "ప్రారంభ ఆఫర్" కర్ణాటక రూట్లలో టికెట్ ధరలపై 20 శాతం కన్సెషన్, ఇతర రూట్లలో 15 శాతం కన్సెషన్‌ను ప్రకటించింది. 'లహరి' బస్సులకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈ కింది చార్ట్‌లో చూడొచ్చు..

ట్రాన్స్ జెండర్‌ల జీవనోపాధి కోసం ప్రత్యేకంగా లోన్ సదుపాయాలు- మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ లో వివక్షకు తావు లేకుండా ట్రాన్స్ జెండర్ ల కోసం, వారి గుర్తింపు, జీవనోపాధి కోసం ప్రత్యేకంగా లోన్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ మరియు ఐటి శాఖ మంత్రిలో కె తారక రామారావు ప్రకటించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ లతో ముచ్చటించిన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వారి పట్ల ఉన్న వివక్షను పోగొట్టడానికి, వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి తగు విధంగా సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది. దళిత బంధు మాదిరిగానే గుర్తింపు కార్డులు పొందిన ట్రాన్స్ జెండర్ లకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.. వారు నిర్భయంగా జీవించేందుకు అసాంఘిక శక్తుల చేతిలో కీలుబొమ్మల ఉండకుండా, వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు, స్వతంత్రంగా జీవించేందుకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని వారికి భరోసా ఇచ్చారు... ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ నుంచి విడుదలైన ఒక లక్ష రూపాయల నగదు మొత్తాన్ని చెక్కు రూపంలో వారికి అందించారు.

ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సమీపంలో పేలుడు.. ఆరుగురు మృతి

కాబూల్, మార్చి 27:ఆఫ్ఘనిస్థాన్‌లో మరో పేలుడు (ఎఫ్రీజీబబి) జరిగింది. రాజధాని కాబూల్‌లోని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ సమీపంలో జరిగిన ఈ సంఘటనలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉన్నట్లు వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సమీపంలోని ఒక వ్యాపార కేంద్రం ముందు సోమవారం పేలుడు సంభవించింది. మాలిక్ అస్గర్ స్క్వేర్‌లోని సెక్యూరిటీ చెక్‌పాయింట్ వద్ద ఒక అనుమానాస్పద వ్యక్తిని భద్రతా దళాలు గుర్తించాయి.

ఇంతలో అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. బాంబులతో తనను తాను పేల్చేసుకున్నాడు. ఈ సంఘటనలో ఆరుగురు మరణించినట్లు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సమీపంలో మూడు నెలల్లో రెండో ఆత్మాహుతి దాడి జరిగినట్లు పేర్కొంది.

కాగా, కాబూల్‌లోని ఇటలీకి చెందిన ప్రభుత్వేతర సంస్థకు చెందిన ఎమర్జెన్సీ ఆసుపత్రికి రెండు మృతదేహాలతోపాటు గాయపడిన 12 మందిని తరలించారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉన్నట్లు ఆ సంస్థ తెలిపింది. మరోవైపు సూసైడ్ బ్లాస్ట్‌లో మరణించిన ఆరుగురూ పౌరులేనని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది.

గాయపడిన వారిలో ముగ్గురు ఆఫ్ఘన్ భద్రతా సిబ్బంది కూడా ఉన్నట్లు తెలిపింది. ఈ దాడికి బాధ్యులు ఎవరన్నది ఇప్పటి వరకు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదని పేర్కొంది. అయితే ఐఎస్ఐఎస్ పనిగా తాలిబాన్ నేతృత్వంలోని ఆఫ్ఘన్ ప్రభుత్వం అనుమానిస్తున్నది.

సీపీఆర్‌పై 98 శాతం మందికి అవగాహన లేదు: మంత్ర

ఆకలి కేకలు ఓ వైపు - ఆహార వ్యర్థం మరో వైపు ..!

'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల నా దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండు పూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం సోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61 శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26 శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13 శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహ వ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్ వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ "ఆహార వ్యర్థాల సూచిక-2021(ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)" నివేదిక కూడా బహిర్గత పరిచింది.

ఆకలి కేకలు ఓ వైపు - ఆహార వ్యర్థం మరో వైపు:

ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో, ముఖ్యంగా కోవిడ్-19 కల్లోలం అనంతరం 3 బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్ వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్)-2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారతం ఉన్నదని తెలుస్తున్నది. డియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు ఏడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్ వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్ వేస్ట్ 59 కేజీలు (19.4 మిలియన్ టన్నులు), చైనాలో ఏడాదికి తలసరి ఫుడ్ వేస్ట్ 64 కేజీలు (91.6 మిలియన్ టన్నులు) ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచు పదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వ సాధారణంగా జరుగుతుంది. కాని కొన్ని సంపన్న గృహాలు, శుభకార్యాలు, విందు భోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్ బిన్ లేదా పెంటపాలు చేయడం నేర సమానమని గమనించాలి.

ఆహార వ్యర్థంతో దుష్ప్రభావాలు:

ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు/క్రిమి సంహారకాలు, ఆర్థిక వనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్ వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవ వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం, ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8 - 10 శాతం హరితగృహ వాయువులు (గ్రీన్‌హౌజ్ గ్యాసెస్) విడుదల అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రికవరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహార వ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం/తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, రుచిగా వండు కోవడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్ట నివారణ సిద్ధిస్తాయని మరువరాదు.

వ్యర్థాల కట్టడి నిర్వహణ:

ఆహార పదార్థ వ్యర్థాలను కట్టడి చేయుట ఫలితంగా మానవాళికే కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతో పాటుగా ఆహార భద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదా, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధి చెందిన ధనిక దేశాలతో (తలసరి వార్షిక వ్యర్థాలు 79 కెజీలు) పాటు అభివృద్ధి చెందుతున్న మధ్య-ఆదాయ (తలసరి 76 కేజీలు), అల్ప-ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, ర్వండాలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్/లెబనాన్/సౌధీ అరేబియాల్లో 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు, కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘానిస్తాన్‌లో 82 కేజీలు, భూటాన్/నేపాల్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి.

అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి, ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్త పడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ఆహార వృధ నేర సమానమని, అదో ఘోర క్రియగా భావిద్దాం, భాధ్యతగా నడుచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

భారత పురోగతిలో 'నారీ శక్తి' కీలకం

న్యూఢిల్లీ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: శక్తివంతమైన దేశంగా భారత పురోగతిలో మహిళా శక్తి కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. నేడు భారతదేశ సామర్థ్యం కొత్త దృక్కోణం నుంచి ఆవిర్భవించిందని, ఇందులో మహిళా శక్తి పాత్ర చాలా కీలకమైందని అన్నారు. ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకు "మన్ కీ బాత్" రేడియో ప్రోగ్రాం 99వ ఎపిసోడ్‌లో మోదీ మాట్లాడారు. 'మన్ కీ బాత్' ఈ ఏడాదిలో ఇది మూడవది. 2014 అక్టోబర్ 3వ తేదీ విజయదశమినాడు మోదీ తొలి 'మన్ కీ బాత్' ఎపిసోడ్ మొదలైంది. రాబోయే ఏప్రిల్ 30న 'మన్ కీ బాత్' నూరవ మైలురాయికి చేరుకోనుంది. 100వ ఎపిసోడ్‌కు సంబంధించి ప్రతి ఒక్కరూ సూచనలను అందించాలని ఈ సందర్భంగా ప్రధాని కోరారు. మహిళా శక్తి ప్రాధాన్యతను ప్రధాని ప్రస్తావిస్తూ, నాగాలాండ్‌లో 75 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా మహిళా శాసనసభ్యులు విధానసభకు చేరుకున్నారని, ఆసియా తొలి మహిళా లోకో పైలట్‌గా సురేఖా యాదవ్ మరో రికార్డు సృష్టించారని అన్నారు. వందే భారత్ తొలి మహిళా పైలట్‌గా ఆమె గుర్తింపు పొందారని ప్రశంసించారు. కంబాట్ యూనిట్‌లో కమాండ్ అపాయింట్‌మెంట్ ద్వారా వైమానిక దళ తొలి మహిళా అధికారిగా గ్రూప్ కెప్టెన్ శైలజా ధామి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన కెప్టెన్ శివ చౌహాన్ సియాచిన్‌లో వౌహరించిన తొలి మహిళా అధికారిణిగా నిలిచారని చెప్పారు. ది 'ఎలిఫెంట్ విస్పరర్స్' అనే డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డు తేవడం ద్వారా నిర్మాత గునీత్ మోంగా, దర్శకులు కార్తికి గోంజాల్వెస్ దేశానికి ప్రశంసలు తెచ్చారని అన్నారు. ఐక్యరాజ్యసమితి కింద శాంతి పరిరక్షణలో మహిళా ప్లాటూన్‌ను భారత్ మోహరించిందని, మహిళలకు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని కొనియాడారు. పండుగల సందర్భంగా దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. పండుగలు ఉత్సాహంగా జరుపుకోండని, అయితే అప్రమత్తంగా ఉండండని ప్రజలను కోరారు. దేశంలో అవయవదానంపై అవగాహన పెరుగుతోందని తెలిపారు. ఒక వ్యక్తి మరణాంతరం అవయవదానం చేస్తే అది ఎనిమిది, తొమ్మిది మందికి కొత్త జీవితాన్ని అందిస్తుందని, వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. 2013లో దేశంలో 5,000 కంటే తక్కువగా ఉన్న అవయవ దానం కేసులు, 2022 నాటికి అది 15,000 కంటే ఎక్కువగా పెరిగిందన్నారు. ఇది సంతృప్తి కలిగించే విషయమని తెలిపారు.

నిజం, ధైర్యం, త్యాగం- ఇది మా వారసత్వం..ఇదే మా బలం

- ఇన్‌స్టాగ్రామ్‌లో రాహుల్‌గాంధీ పోస్ట్

న్యూ డిల్లీ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గాంధీ కుటుంబ వారసత్వం, బలాన్ని హైలెట్ చేస్తూ రాహుల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. తన సోదరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మూడు దశాబ్దాల నాటి సంఘటనను వివరిస్తూ చేసిన ఆవేశభరిత ప్రసంగానికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 2019 పరువు నష్టం కేసులో దోషిగా తేలిన రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ ఎంపీగా అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రాహుల్‌పై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం దేశవ్యాప్తంగా 'సంకల్ప్ సత్యాగ్రహ' దీక్షలు చేపట్టింది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద చేపట్టిన దీక్షలో ప్రియాంక గాంధీ పాల్గొని మాట్లాడారు. తన తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అంత్యక్రియల సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని మోస్తూ రాహుల్ ఆర్మీ ట్రక్కు వెనుక నడిచిన సంఘటనను గుర్తు చేస్తూ ప్రియాం ఆవేశపూరిత ప్రసంగం చేశారు. '32 ఏళ్ల క్రితం, మా నాన్న (రాజీవ్ గాంధీ) మృతదేహం అంత్యక్రియల కోసం తీన్‌మూర్తి భవన్ నుంచి బయలుదేరుతోంది. మృతదేహాన్ని మోస్తూ రాహుల్ నడిచి ఎండలో ఆర్మీ ట్రక్కు వెనకే నడిచారు. అప్పుడు మా నాన్న మృతదేహానికి త్రివర్ణ పతాకం చుట్టారు. కానీ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మా నాన్నను మీరు అవమానించారు. ఇప్పుడు ఆ అమరవీరుడి కుమారుడిని దేశద్రోహి అంటున్నారు. అతని దేశభక్తిని ప్రశ్నిస్తున్నారు. నెహ్రూ ఇంటిపేరును ఈ కుటుంబం ఎందుకు ఉపయోగించలేదని పార్లమెంటులో ప్రధాని ఎద్దేవా చేశారు. అలా ప్రశ్నించి మీరు మా మొత్తం కుటుంబాన్ని, కశ్మీరీ పండిట్ల సంప్రదాయాన్ని అవమానించారు' అని ప్రియాంక పేర్కొన్నారు. ఈ వీడియో షేర్ చేసిన రాహుల్.. 'నిజం, ధైర్యం, త్యాగం ? ఇది మా వారసత్వం. ఇదే మా బలం కూడా' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ట్విట్టర్ బయో ని 'డిస్ క్వాలిఫైడ్ ఎంపీ' గా మార్చుకున్న విషయం తెలిసిందే.

దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తున్న తెలంగాణ పోలీస్...

-మహిళా భద్రతకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ దేశానికి ఆదర్శప్రాయం
-రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ

జయశంకర్ భూపాలపల్లి , మార్చి 26: రాష్ట్ర పోలీస్ అత్యుత్తమంగా శాంతి, భద్రతలు కాపాడుతూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర హోమ్ మంత్రి ఎం.డి. మహమూద్ అలీ అన్నారు. జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ మహమూద్ అలీ స్థానిక ఎమ్మేల్యే వెంకటం మణారెడ్డి, డి.జి.పి. అంజని కుమార్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి దాదాపు 10 కోట్లతో నిర్మించిన 4 పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభించారు. భూపాల్ పల్లి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీకి జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన హోం శాఖ మంత్రి అనంతరం మొగుళపల్లి లో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం టేకుమట్లలో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేరుగా పలిమేల, కాళేశ్వరం పోలీస్ స్టేషన్లు వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి అక్కడ నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కెసిఆర్ 2001 ఏప్రిల్ 27న ఉద్యమ పార్టీ స్థాపించారని, తెలంగాణకు సాధన కోసం ఇతర పార్టీల మద్దతు తీసుకునే సందర్భంగా అనేక అపోహలు అవరోధాలు దాటుకుంటూ 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధించారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిన కోత్తలో శాంతి భద్రతలు తప్పడం, నక్సలిజం పెరుగుతుందనే వంటి అనేక అపోహలను సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన పోలీసు శాఖ పటాపంచలు చేసిందని, దేశంలోనే అత్యుత్తమంగా శాంతి భద్రతలను కాపాడుతూ మన పోలీసులు ఆదర్శంగా నిలిచారని హోం మంత్రి తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో అధిక పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.700 కోట్లు ఖర్చు చేసి పోలీసులకు ఆధునిక పేట్రోలింగ్ వాహనాలు అందించారని, డయల్ 100 వ్యవస్థను పటిష్టం చేశారని హోం మంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజలో విశ్వాసాన్ని పెంపొందించామని, నూతన పోలీస్ నియామకాలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి, ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని హోంమంత్రి తెలిపారు. మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షీ టీమ్స్ లు అద్భుతమైన విజయాలు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచారని, అనేక రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేసి అక్కడ అమలు చేస్తున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. నూతన రాష్ట్రంలో పోలీసు వ్యవస్థకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ కల్పించామని, రాజకీయ జోక్యాన్ని తగ్గించామని, పోలీస్ శాఖ అమలు చేస్తున్న నూతన విధానాల ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా గత 8 సంవత్సరాలలో క్రైమ్ రేట్ తగ్గిపోయిందని, దేశంలో సురక్షితమైన మహా నగరంగా హైదరాబాద్ నిలిచిందని అన్నారు. ఆధునిక నేరాలను అరికట్టేందుకు అవసరమైన పరిజ్ఞానం, వసతులు పోలీస్ శాఖకు అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మోడల్ పోలీస్ స్టేషన్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు.

దేశ వ్యాప్తంగా వినియోగిస్తున్న సిసి కేమేరాల్లో 64% మన రాష్ట్రంలో ఏర్పాటు చేసి పటిష్ట నిఘా పెట్టామని తెలిపారు. సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు. గతంలో పోలీసుల పట్ల ఉన్న భయం స్థానంలో ప్రస్తుతం గౌరవం ఏర్పడిందని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా శాంతిభద్రతలు ఉన్న కారణంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ అవసరాలు 3 రేట్లు పెరిగినప్పటికీ నిరంతరాయంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని, ఇంటింటికి త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, రైతు సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ప్రజలకు పరిపాలన చెరువు చేసేందుకు 23 నూతన జిల్లాలు ఏర్పాటు చేశామని, జపాన్ దేశంలో పోలీసులు పౌరులకు స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి సహాయం చేస్తారని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోరుల సమస్యలు పరిష్కారానికి పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎన్నారై స్నేహితులు తెలుపడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

గతంలో పోలీస్ స్టేషన్ల నిర్వహణ కోసం ఎలాంటి నిధులు ఇచ్చేవారు కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతినెల పట్టణ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ నిర్వహణకు 75 వేలు, రూరల్ ప్రాంతంలో 50 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో 25 వేలు అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కుల శ్రీహర్షిణీ మాట్లాడుతూ అటవీ సంరక్షణ చేసుకుంటూ ప్రజలకు భద్రత కల్పించేందుకు అటవీ ప్రాంతాలైన పలిమేల, కాళేశ్వరం లో పోలీస్ స్టేషన్ నూతన భవనాలు నిర్మించుకోని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. పలిమేలలో పోలీస్ భవన నిర్మాణానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి షీ టీం ఏర్పాటు చేసి ప్రతి మహిళకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎం.పీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ ప్రజలతో స్నేహపూర్వక వైఖరి అనుసరిస్తు పోలిస్ శాఖ కట్టుదిట్టంగా శాంతి భద్రతలను అమలు చేస్తుందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపి అంజని కుమార్ మాట్లాడుతూ. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 200 కోట్లతో నూతన పోలీస్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, భూపాల్ పల్లి, ములుగు మహబూబాబాద్ జిల్లాలలో 38 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ జిల్లా పోలీస్ కార్యాలయాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి 50 కోట్ల రూపాయల ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు . పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని, న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభించిన 4 నూతన పోలీస్ స్టేషన్ భవనాలు ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక నేరస్థులను 24 గంటల వ్యవధిలో పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. శాంతిభద్రతల అంశంపై సీ.ఎం. కేసీ ఆర్ ప్రాధాన్యత కల్పిస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నరని, పోలీస్ ఉన్నతాధికారులు ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా మంచి ఫలితాలు లభించాయని తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ నేరస్థుల పట్ల పోలీసులు భయం సింహస్వప్నంలా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

టేకుమట్ల మండలంలో 2.5 కోట్ల ఖర్చు చేసి కార్పోరేట్ స్థాయిలో పోలిస్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, ఇక్కడ భూ సమస్య ఏర్పడితే ప్రత్యేక 2.5 ఎకరాలు కోనుగోలు చేసి ఆ సమస్యను పరిష్కరించామని, ఇదే ప్రాంగణంలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు స్టాఫ్ క్వార్టర్స్, కాంపౌండ్ వాల్ మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరగా, ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజూరు చేస్తామని హోమ్ మినిస్టర్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ కోలేటి దామోదర్ , వరంగల్, జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్, గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ భవష్ మిశ్రా ,జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, స్థానిక ప్రజా ప్రతినిధులు తాసిల్దార్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

జగన్ మంచోడే కాని...చెప్పుడు మాటలు వింటాడు..

అమరావతి మార్చ్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్),;వైసీపీ లోగుట్టు టోటల్ గా ఏమి జరుగుతోందో సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు చెప్పేశారు. కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డితో మొదలుపెడితే మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఆనం రామనారాయణరెడ్డి ఉండవల్లి శ్రీదేవి అంతా కూడా జగన్ కంటే కూడా ఎక్కువగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి మీదనే విమర్శలు చేస్తూ వచ్చారు. సజ్జలను ఏకంగా రాజ్యాంగేత శక్తిగా అభివర్ణిస్తున్నారు. జగన్ చుట్టూ భజన బృందం ఉంటుందని ఆనం అంటున్నారు. సజ్జల వేల కోట్లు సంపాదించారని కూడా ఆయన విమర్శల బాణాలు విసిరారు. కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి అయితే సజ్జలనే ఎక్కువగా టార్గెట్ చేస్తూ మాట్లాడారు. ఇక మేకపాటి కూడా జగన్ చుట్టూ ఉన్న వారు మహానుభావులు వారంతా కలసి ఏదో రోజున వైసీపీని ముఖ్యమంత్రి జగన్ని కూడా అవమానకరమైన పరిస్థితికి తీసుకెళ్తారు అని విమర్శించారు. ఉండవల్లి శ్రీదేవి సైతం అదే మాట అంటున్నారు. ఆమె తనకు ఏపీలో ఏదైనా జరిగితే సజ్జల కారకుడు అవుతారని సంచలన ఆరోపణలు చేశారు. అందుకే ముందు జాగ్రత్తగా జాతీయ ఎస్సీ కమిషన్ కి కూడా ఫిర్యాదు చేసిన తరువాతనే ఏపీలో అడుగుపెడతాను అని అంటున్నారు. ఇలా కనుక చూసుకుంటే సజ్జల మీదనే అంతా విరుచుకుని పడుతున్నారు. జగన్ మంచోడే అని కూడా అంటున్న పరిస్థితి ఉంది. జగన్ మంచి హృదయం ఉన్న వారు. ఆయన నా లాంటి ఒక డాక్టర్ కి ఎమ్మెల్యే అయ్యే చాన్స్ ఇచ్చారు అని ఉండవల్లి అంటూ ఎప్పటికీ జగన్ మీద తనకు గౌరవం అలాగే ఉంటుందని అన్నారు. కానీ అదే జగన్ చెప్పుడు మాటలు వింటున్నారు అన్నదే తన బాధ ఆవేదన అని ఆమె చెప్పడం విశేషం. ఆనం కూడా రాజ్యాంగేతర శక్తిగా ఒకరు ఉన్నారని సజ్జల మీద విమర్శలు చేశారు. సజ్జల మీద కోటం రెడ్డి అయితే సవాళ్ళే చేశారు. మరి జగన్ కి మంత్రులకు ఎమ్మెల్యేలకు పార్టీ నేతలకు మధ్య అతి పెద్ద గ్యాప్ ఏర్పడింది అని అంటున్నరు. ఆ అంతరానికి కారకులు ఎవరు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. నిజానికి జగన్ దాకా ఏ విషయం వెళ్లడం లేదు అని కూడా అంటున్న వారు పార్టీ లోపలా చాలా మంది ఉన్నారు. జగన్ అపాయింట్మెంట్ కోసం ఎవరైనా కోరినా ఆ సంగతి ఆయన దాకా చేరుతుందో లేదో అన్న వారూ ఉన్నారు. 151 సీట్లతో ప్రజలు ఎన్నుకున్న సీఎంగా జగన్ ఉన్నారు. జగన్ ఆలోచనలు కూడా ప్రజల కోసమే అని నమ్మే వారిలో ఆయనని విభేదించి బయటకు వచ్చిన వారూ ఉన్నారు. కానీ జగన్ కి పార్టీకి మధ్యలో కొన్ని శక్తులు చేరి ఇలా చేస్తున్నాయని అంటున్నారు. టోటల్ గా సజ్జల మీదనే అంతా విమర్శలు చేస్తున్నారు. ఆయన వేల కోట్లు సంపాదించుకున్నారని ఆనం లాంటి సీనియర్ చేసిన సీరియస్ ఆరోపణలకు విలువ ఉండకుండా ఎలా ఉంటుంది అన్న చర్చ కూడా సాగుతోంది.

మరి పార్టీలో ఏమి జరుగుతోందో అన్నది అధినాయకత్వానికి తెలుస్తోందా లేక తాము చేసిన విమర్శలను వక్రీకరించి చూపే వారి మాటలనే నమ్ముతోందా అన్నదే ఎమ్మెల్యేల అవేదనగా కనిపిస్తోంది. నిజానికి ప్రతీ ఎమ్మెల్యే రెండు లక్షల మంది ప్రజల చేత ఎన్నుకోబడి వస్తారు. వారి తమ నియోజకవర్గానికి రాజు. వారినే జనాలు ఏ సమస్య అయినా అడుగుతారు

అలనటి పరిస్థితులలో వారు ఏమీ చేయలేక ఉత్సవ విగ్రహాల మాదిరిగా ఉండిపోతే అది వారి పదవికే అవమానం. సీనియర్లు అయితే అసలు ఇలాంటివి భరించలేరు. ఆనం కూడా తరచూ తన ప్రాంత సమస్యలను మాట్లాడేవారు. అధికారుల మీద ఆయన విమర్శలు చేసేవారు. అది ఎలా తప్పు అవుతుంది అన్నదే పెద్దాయన ఆవేదన. ఇక్కడ మరో విషయం ఉంది మేకపాటిది ఆనం ది ఒక్కటే సమస్య. ఈ ఇద్దరి నియోజకవరాలలో కొత్తగా వేరే వారిని నియమించి వారి ద్వారా అజమ

వరంగల్‌లో నాగ దేవత ఆలయాన్ని సందర్శించిన స్టార్ మా బృందం

వరంగల్ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); పాములకు, మనుషులకు మధ్య ఈ పగ,ప్రతీకారాలేనా ? ఇంకేమీ లేవా ? అని అంటే చాలానే ఉన్నాయి. ఆ బంధాలనే తాము చూపుతామంటూ స్టార్ మా వినూత్నమైన కథనంతో నాగపంచమి సీరియల్‌తో వస్తుంది ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగా భక్తుల పూజలనందుకుంటున్న నాగేంద్రుని పలు ఆలయాలతో పాటుగా అతి ముఖ్యమైన దేవాలయాలను సందర్శించే కార్యక్రమం పెట్టుకుంది స్టార్ మా లో ప్రసారం కానున్న నాగపంచమి సీరియల్ బృందం. దీనిలో భాగంగా ఈ రోజున వరంగల్‌లోని నాగమయ్య ఆలయాన్ని సందర్శించింది ఈ బృందం.. నాగదేవతగా పాములను కొలిచే మనిషి, ఆ పామును చూడగానే విషసర్పంగా భావించి చంపేయడానికి సిద్ధమవుతాడు.

పగబట్టిన పాము, మనిషి బంధం చూపుతూ ఎన్నో కథలు చాలామందికి తెలుసు. సైన్స్ , అసలు పాములు పగబట్టవని , అదంతా ఉత్తిదే అని కొట్టి పడేస్తే, నమ్మకాలు మాత్రం అబ్బే, పాములు పగబడతాయి తమకు అనుభవాలున్నాయనే వారు కొందరు. పాలు పోసి కాపాడమ్మా అని నిర్మలమైన మనసుతో ప్రార్థిస్తే చాలు తానున్నాననే నాగదేవత కథనంతో తీర్చిదిద్దిన ఈ సీరియల్ స్టార్ మాలో మార్చి 27 నుంచి రాత్రి 8 గంటలకు ప్రసారం కాబోతుంది. ఈ దేవాలయాలను దర్శించి, భక్తులతో ముచ్చటించిన నాగపంచమి బృందం, ఈ నెల 27 నుంచి స్టార్‌మా లో ఈ సీరియల్ ప్రసారం కానుందని, గతంలో ఎన్నడూ చూడని నాగదేవత కథతో ఇది ప్రసారం కానుందని వెల్లడించింది.

మహిళలు సంఘటితంగా ఉంటేనే మహిళా సాధికారికత: జే.డి.లక్ష్మినారాయణ

హైదరాబాద్ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); నేటి సమాజం కుటుంబం,గుడి,బడి లతో ముడిపడి ఉన్నాయన్నారు. మహిళలు సంఘటితంగా ఉంటేనే మహిళా సాదికరికత సాధ్యమవుతుందని సిబిఐ మాజీ డైరెక్టర్ జే.డి.లక్ష్మినారాయణ అన్నారు. .అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవం వేడుకలు నిజాం పెట్ లో శ్రీశ్రీ హోలిస్టిక్స్ హాస్పిటల్స్ మరియు సెంట్రల్ ఫర్ మహిళా సాధికారత, మరియు డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలోఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి జే.డి.లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఆవశ్యకత, ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదురుకొంటున్న సమస్యలు , పరిష్కారం,పోరాటాలు మొదలగు అంశాలపై సోదాహరణంగా వివరించారు. స్త్రీలు ధైర్యంగా సమస్యలు ఎదుర్కుంటూ ముందుకుసాగాల నిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ రచయిత్రులు ఐనంపూడి శ్రీ లక్ష్మి,శివ లింక నాగ ఉదయ లక్ష్మి,తదితరులను జే.డి.లక్ష్మినారాయణ శాలువాతో ఘనంఘ సత్కరించారు

రష్యా అణ్వాయుధాలను దాచి పెట్టే క్షేత్రంగా బెలారస్

న్యూ డిల్లీ మార్చ్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉక్రెయిన్ తో రష్యా యుద్ధం ప్రారంభించి ఏడాది దాటిపోయింది. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్ పై రష్యా అధినేత వ్లాదిమర్ పుతిన్ యుద్ధం మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. మొదట్లో వరుస విజయాలతో ఉక్రెయిన్ లో కీలక నగరాలను ప్రాంతాలను చేజిక్కించుకుంటూ రష్యా ముందుకు దూసుకుపోయింది. కొద్ది రోజుల్లోనే ఆ దేశాన్ని చాపచుట్టేసేలా కనిపించింది.

అయితే ఉక్రెయిన్.. అమెరికా బ్రిటన్ తదితర దేశాలు అందిస్తున్న ఆయుధాలతో రష్యాపై పోరాటం సాగిస్తోంది. రష్యా తమ నుంచి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను ఒక్కొక్కటిగా తిరిగి తన ఆధీనంలోకి తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్యా అధినేత పుతిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రష్యా మిత్ర దేశం బెలారస్ లో వ్యూహాత్మక అణ్వాయుధాలను మోహరించాలని నిర్ణయించారు. రష్యా? ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు పూర్తి మద్దతుగా నిలిచిన ఏకైక దేశం బెలారస్ కావడం గమనార్హం. రష్యన్ బలగాలకు బెలారస్ పూర్తి స్థాయిలో సహకారమందిస్తోంది. అంతేకాకుండా ఉక్రెయిన్ పై దాడికి బెలారస్ ను స్థావరంగా వాడుకోవడానికి బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో రష్యాకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ తమకు లొంగకపోతే ఆ దేశంపై అణ్వాయుధాల ప్రయోగానికి వెనుకాడబోమని పుతిన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో తాజాగానూ పుతిన్ అణ్వస్త్ర ప్రయోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా మిత్రదేశమైన బెలారస్ లో వ్యూహాత్మక అణ్వాయుధాలను దాచి పెట్టే యూనిట్ల నిర్మాణం జులై 1 నాటికి పూర్తవుతుందని పుతిన్ వెల్లడించారు. సంప్రదాయ ఆయుధాలు సహా అణ్వస్త్రాలను మోసుకెళ్లగలిగే సామర్థ్యం ఉన్న 'ఇస్కందర్' అనే స్వల్ప శ్రేణి క్షిపణి వ్యవస్థను ఇప్పటికే బెలారస్కు పంపించామని ఆయన తెలిపారు. ఐరోపాలోని పలు దేశాల్లో అమెరికా ఆధ్వర్యంలోని నాటో కూటమి ఇప్పటికే అణ్వాయుధాలను మోహరించిన సంగతి తెలిసిందే. దానికి కౌంటర్ గానే పుతిన్ తాజాగా ఈ చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

అయితే అణ్వస్త్రాలను బెలారస్ లో మోహరించినప్పటికీ వాటిని నియంత్రించే అధికారాన్ని మాత్రం బెలారస్కు బదిలీ చేయబోమని పుతిన్ తెలిపారు. అలాగే అణు నిరాయుధీకరణ నిబంధనలను కూడా తాము ఉల్లంఘించబోమని వెల్లడించారు. అణ్వస్త్రాల మోహరింపును పుతిన్ సమర్థించుకున్నారు. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో ఈ విషయంలో ఎప్పటి నుంచో తమను అభ్యర్థిస్తున్నారని.. ఈ నేపథ్యంలోనే ఆ దేశంలో అణ్వాయుధాలను ఉంచాలని నిర్ణయించామన్నారు. అణ్వస్త్రాల మోహరింపు విషయంలో తమది అసాధారణమైన నిర్ణయం కాదన్నారు. అమెరికా ఇదే పనిని ఎన్నో ఏళ్లుగా చేస్తోందని పుతిన్ గుర్తు చేశారు. అమెరికా... ఐరోపాలోని ఆరు విభిన్న నాటో దేశాల్లో అణు ఆయుధాలను ఉంచిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా లాగే తాము కూడా అలాగే చేయాలని నిర్ణయించుకున్నామని పుతిన్ వెల్లడించారు. అయితే ఈ క్రమంలో తాము అణు నిరాయుధీకరణ ఒప్పందాలను ఉల్లంఘించడం లేదని పుతిన్ తెలిపారు. పాశ్చాత్య దేశాలే ఉక్రెయిన్ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయని పుతిన్ ఆరోపించారు. వివిధ దేశాలు ప్రజల భవిష్యత్తో ఆడుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

అమెరికా, యూరప్‌లలో బ్యాంకింగ్ వ్యవస్థల్లో నెలకొన్న ఒత్తిడి నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంసిద్ధతను ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 27:ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి, పని తీరుపై ఈ రోజు జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ సమీక్షించారు.

అమెరికా, యూరప్ దేశాలలో కొన్ని ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకులు మూతపడడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక సవాళ్లు ఎదుర్కోవడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏమేరకు సిద్ధంగా ఉన్నాయన్న అంశం ప్రధానంగా సమావేశంలో చర్చకు వచ్చింది.

సమావేశానికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిషన్ రావు కరాడ్, కేంద్ర ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి డాక్టర్ వివేక్ జోషి, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎండీలు, సీఈఓలు హాజరయ్యారు.

సిలికాన్ వ్యాలీ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంక్ వైఫల్యం, రుణ పరపతి రంగంలో ఏర్పడిన సంక్షోభం అంశాలపై ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎండీలు, సీఈఓ లతో శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రత్యేకంగా చర్చించారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం ప్రభుత్వ రంగ బ్యాంకులపై దీర్ఘ కాలం, స్వల్ప కాలంలో ఏమేరకు ప్రభావం చూపిస్తుంది అన్న అంశాన్ని శ్రీమతి సీతారామన్ సమీక్షించారు.

నియంత్రణ వ్యవస్థను సమర్థంగా అమలు చేసి, డిపాజిట్లు, ఆస్తుల అంశాలపై దృష్టి సారించి పరిస్థితిని ఎదుర్కోవడానికి తగిన చర్యలతో సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు శ్రీమతి సీతారామన్ సూచించారు.

ఒకే అంశానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు వీటి వల్లక ఎదురయ్యే ప్రతికూల ప్రభావాలతో సహా ఒత్తిడి కలిగించే అంశాలను గుర్తించడానికి బ్యాంకులు వ్యాపార నమూనాలను నిశితంగా పరిశీలించాలని ఆర్థిక మంత్రి సూచించారు.

సంక్షోభ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యూహాలను రూపొందించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని శ్రీమతి సీతారామన్ అన్నారు.

బ్యాంకుల్లో అత్యుత్తమ కార్పొరేట్ పరిపాలన విధానాలు అమలు చేస్తున్నామని మంత్రి కి ప్రభుత్వ రంగ బ్యాంకుల ఎండీలు, సీ ఈఓలు వివరించారు. నియంత్రణ విధానాల అమలు చేయడం,పటిష్ట ద్రవ్య విధానాలు, ప్రేమ తీవ్రత ఎదుర్కోవడానికి తగిన చర్యలు అమలు చేస్తున్నామన్నారు అంతర్జాతీయ బ్యాంకింగ్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ ప్రతికూల ప్రభావాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. బ్యాంకుల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంది అని వివిధ ఆర్థిక ప్రమాణాలు వెల్లడించాయి.

తాజా పరిస్థితిని సుదీర్ఘంగా సమీక్షించిన అనంతరం వడ్డీ రేటు పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఒత్తిడి కలిగించే అంశాలను గమనించాలని శ్రీమతి సీతారామన్ సూచించారు.

గుజరాత్ గిఫ్ట్ సిటీ లో అంతర్జాతీయ బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించటానికి శాఖలు నెలకొల్పి అంతర్జాతీయ అవకాశాలు సాధించాలని బ్యాంకులకు శ్రీమతి సీతారామన్ సలహా ఇచ్చారు. భారతీయ సంతతికి చెందిన వ్యక్తుల అవసరాలు గుర్తించాలని అన్నారు.

దేశంలో సాధారణ బ్యాంకింగ్ పరిస్థితిపై సమావేశం చర్చించింది. పనితీరు మెరుగు పరుచుకోవడానికి బ్యాంకులకు ఆర్థిక మంత్రి పలు సూచనలు చేశారు.

కొన్ని రుణ సాధనాల్లో పన్ను మధ్యవర్తిత్వాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను బట్టి డిపాజిట్లను ఆకర్షించడానికి దృష్టి కేంద్రీకరించిన చర్యలు తీసుకోవాలని శ్రీమతి సీతారామన్ సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా రుణ పరపతి అందించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. జాతీయ సగటు కంటే రుణ మంజూరు శాతం తక్కువగా ఉన్న రాష్ట్రాలు ముఖ్యంగా ఈశాన్య మరియు తూర్పు ప్రాంతాలలో రుణాలు ఎక్కువగా మంజూరు చేయాలని మంత్రి సూచించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి, ఈ-నామ్, డ్రోన్ ఉత్పత్తి వంటి రంగాలలో వ్యాపార అవకాశాలు మెరుగు పరుచుకోవడానికి చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి సరిహద్దు, తీర ప్రాంతాల్లో ఇటుక, మోర్టార్ రంగాల్లో బ్యాంకింగ్ కార్యక్రమాలు ఎక్కువ చేయాలని అన్నారు. ప్రత్యేక కార్యక్రమాలు, ప్రచారాల ద్వారా 2023-24 బడ్జెట్‌లో ప్రకటించిన మహిళా సమ్మాన్ బచత్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని బ్యాంకులకు శ్రీమతి సీతారామన్ సూచించారు.

విజయంతంగా 36 ఉపగ్రహాలతో కూడిన జీఎస్ఎల్ వీ మార్క్ 3 - ఎం3 రాకెట్ ప్రయోగం

శ్రీహరి కోట మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మరో సక్సెస్ ను తన ఖాతాలో వేసుకుంది సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ లోని ఇస్రో సంస్థ. 36 ఉపగ్రహాలతో కూడిన జీఎస్ఎల్ వీ మార్క్ 3 - ఎం3 రాకెట్ ను విజయంతంగా దూసుకెళ్లింది. ఈ ప్రయోగం కోసం శనివారం నుంచి కౌంట్ డౌన్ ను షురూ చేశారు. మొత్తం 24.30 గంటల పాటు సాగిన కౌంట్ డౌన్ కు ముగింపు పలుకుతూ ఆదివారం ఉదయం 9 గంటల వేళలో ప్రయోగాన్ని చేపట్టారు. 5805 కేజీల బరువు ఉన్న 36 ఉపగ్రహాలను భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని లియో ఆర్బిట్ లో 87.4 డిగ్రీల వంపులోని కక్ష్యలోకి ప్రవేశ పెడతారు. ఈ ప్రయోగం 19.7 నిమిషాల్లో పూర్తి చేశారు. అనుకున్నది అనుకున్నట్లుగా ప్రయోగం సక్సెస్ కావటంతో శాస్త్రవేత్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రయోగం పూర్తిగా వాణిజ్యపరమైనది. ఇస్రోకు చెందిన వాణిజ్య విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ రెండు దశల్లో మొత్తం 72 శాటిలైట్లను ప్రయోగించేందుకు వీలుగా వన్ వెబ్ తో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఇందులో భాగంగామొదటి 36 ఉపగ్రహాలను గత ఏడాది అక్టోబరు 23న విజయవంతంగా ప్రయోగిస్తే.. తాజాగా రెండో విడత ప్రయోగంలో మరో 36 ఉపగ్రహాలను నింగిలోకి పంపారు. ఇక.. ఈ ప్రయోగం మొత్తం బ్రిటన్ కు చెందిన నెట్ వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ కంపెనీ.. భారత్ కు చెందిన భారతి ఎంటర్ ప్రైజెస్ (అదేనండి ఎయిర్ టెల్) సంయుక్త అవసరాల కోసం దీన్ని ప్రయోగించారు. ఇస్రోతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా నాలుగేసి ఉప గ్రహాల్ని ఒక్కో సారి విడుదల చేస్తూ.. మొత్తం తొమ్మిది విడతలుగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టారు. ఈ ప్రయోగం సక్సెస్ తో మరిన్ని మెరుగైన సేవల్ని ఎయిర్ టెల్ అందించే వీలుంటుందని భావిస్తున్నారు. అయితే.. ఏయే సేవల కోసంతామీ ప్రయోగాన్ని చేపట్టిన వైనాన్ని ఎయిర్ టెల్ వెల్లడించలేదు.

అంగట్లో రేషన్ బియ్యం.. చోద్యం చూస్తున్న అధికార గణం..

గిద్దలూరు, మార్చి 27: గిద్దలూరు నియోజకవర్గంలో అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా యథేచ్ఛగా సాగిపోతుంది. రేషన్ మాఫియా ఆగడాలకు అడ్డే లేకుండాపోయింది. అధికారులతో చేతులు కలిపి రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుందని ఫిర్యాదులు వచ్చిన ఎన్ఫోర్స్మెంట్, రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గిద్దలూరు, కొమరోలు, బెస్తవారిపేట, రాచెర్ల మండలాల్లోని కొందరు డీలర్లతో మిలాఖత్ అయి అక్రమార్కులు అక్రమార్జనకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం ఇచ్చిన అధికారులు స్పందించడం లేదని అంటున్నారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వచ్చి రేషన్ బియ్యం పట్టుకుంటున్నారంటే స్థానిక అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. అడిగేవారు అడ్డుకునేవారు కనుచూపు మేరలో కనిపించకుండా పోవడంతో అక్రమ రేషన్ దందా వ్యాపారులు ఆడిందే ఆట పాటిందే పాటగా జరిగిపోతుంది. గిద్దలూరు ప్రాంతంలో అక్రమ రేషన్ వ్యాపారం అక్రమార్కులకు కల్పతరువుగా మారి జేబులు నింపుతుంది. గిద్దలూరు కేంద్రంగా అక్రమ బియ్యం రవాణా జరుగుతుందని ఇక్కడి నుండి కర్నూలు, కడప జిల్లాలకు ప్రత్యేక వాహనాల్లో గుట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయాల్లో తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యం కిలో రూ.10లకు కొనుగోలు చేసి వాటిని మిల్లులకు తరలించి పాలిష్ పట్టి తిరిగి వాటినే నాణ్యమైన బియ్యంగా టిక్కీలుగా మార్చి టిక్కీ (50కిలోలు) రూ.2000లకు అమ్ముతు మోసం చేస్తున్నారని తెలిసింది.

గిద్దలూరు ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాలో చోటా నాయకులు చక్రం తిప్పుతున్నట్లు తెలిసింది. వీరు అధికారులతో చేతులు కలిపి అక్రమ దందా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రాజెక్టు

న్యూఢిల్లీ, మార్చి 27:ప్రాజెక్ట్ చీతా పై ఏర్పాటైన పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సమావేశం నిన్న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మాట్లాడిన మంత్రి పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రధాన మంత్రి ఇస్తున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రాజెక్టు చీతా రూపొంది అమలు జరుగుతున్నదని అన్నారు. చీతాలను తిరిగి భారతదేశానికి తీసుకురావడానికి, కోల్పోయిన వైభవాన్ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి శ్రీ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ అభివృద్ధి, పర్యావరణహిత పర్యాటక రంగం అభివృద్ధి వల్ల స్థానికులకు జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రాజెక్ట్ చీతాపై పార్లమెంట్ సంప్రదింపుల కమిటీ సవివరంగా చర్చించింది. ఆఫ్రికా దేశాల నుంచి దేశానికి చీతాలను తరలించిన కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం ప్రశంసించింది. అనంతరం పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గాల్లో అటవీ, వన్యప్రాణుల సమస్యలు, ప్రజలు, వన్యప్రాణుల సంరక్షణ కు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. కమిటీ సభ్యులు అందించిన సూచనలకు ధన్యవాదాలు తెలిపిన శ్రీ యాదవ్, లేవనెత్తిన అన్ని సమస్యలను సరైన రీతిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.



శ్రీశైలం గౌడ్ సత్రంల అవతవకలపై తెలంగాణ గౌడ మహిళా సంఘం సమావేశం

హైదరాబాద్ మార్చ్ 26 :శ్రీశేలం గౌడ్ సత్రంల అవతవకలపై తెలంగాణ గౌడ మహిళా సంఘం సమావేశం ఇందిరా పార్క్ వద్ద జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ గోన్నె పప్పలగౌడ్, మందు గుల అపర్ణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు బాలగోని నిర్మల గౌడ్, జయశ్రీ గౌడ్, వేద గౌడ్, ట్రెజరర్ తిగుళ్ల శోభ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజకుమారి ,స్టేట్ బాడీ వైస్ ప్రెసిడెంట్ మమత గౌడ్, జాయింట్ సెక్రటరీలు పద్మ గౌడ్, విజయ గౌడ్, బీసీ కన్వీనర్ దీపిక, రాజేంద్రనగర్ బిసి ప్రెసిడెంట్ జ్యోతి తదితరులు హాజరైనారు .సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పేపర్స్ లీకెజిలు, , శ్రీశేలం గౌడ్ సత్రంలో జరిగిన అవకతకులపై చర్చించారు. వీటిపై గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేయు కృష్ణమూర్తి, పల్లె లక్ష్మణ్ గౌడ్, చింతల మల్లేశం గౌడ్ పెద్దలతో చర్చించి తగిన పరిష్కార కనుగొనాలని తీర్మానించారు.

కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ చేతులు కలుపనుందా?

హైదరాబాద్ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌తో ఒక్కసారిగా బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైంది. ఇలా రాష్ట్రంలో అనేక సమస్యలు ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ విషయంలో చేసిన అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని భావిస్తున్నారు కేసీఆర్. రాహుల్ గాంధీకి మద్దతు ఇస్తూ కేసీఆర్ చేసిన ప్రకటనతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌తో మైత్రి కన్ఫామ్ అన్న ప్రచారం సాగుతోంది. మరోవైపు.. గులాబీ దళపతి సిగ్నల్ ఇవ్వకుండానే వామపక్షాలు కలిసి పోటీ చేసేందుకు కసరత్తు ప్రారంభించాయి. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో బీఆర్ఎస్ క్యాడర్‌లో ఏం జరగబోతోందన్న అయోమయం నెలకొంది. ఇప్పటికే రెండుసార్లు విచారించిన ఈడీ.. తదుపరి విచారణ తేదీని హోల్డ్‌లో పెట్టింది. ఈ లోగా కింది స్థాయి క్యాడర్ నుంచి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీలో అయోమయం ఏర్పడింది. దీని నుంచి గట్టెక్కడానికి ముఖ్యమంత్రి నేరుగా రంగంలోకి దిగారు. ఆత్మీయ సమ్మేళనాల పేరిట మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూనే.. ఇంకోవైపు క్యాడర్‌ను కాపాడుకునే పనిలో పడ్డారు అధినేత. దీనిలో భాగంగా తెలంగాణ సమాజాన్ని ఉద్దేశిస్తూ ఈనెల 19న సుధీర్ఘ లేఖ రాశారు. ఒకప్పుడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో నెలకొన్న అనేక సమస్యలు, ఇబ్బందులను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రజలకు రాసిన లేఖలో సీఎం కేసీఆర్ ప్రస్తావించారు.

ఆత్మీయ సమ్మేళనాల్లో తీవ్ర అసంతృప్తి

అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగినా.. ఫలితం లేకపోయింది. ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజకవర్గల్లో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో తీవ్ర స్థాయిలో అసంతృప్తి బయట పడింది. పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్న వారికి తగిన ప్రాధాన్యత లేకపోవడంతో మంత్రి తలసాని లాంటి వాళ్ళను ఏకాకంగా ఆత్మీయ సమ్మేళనంలోనే కడిగి పడేసారు కార్యకర్తలు. మరోవైపు.. టికెట్ల కోసం అసమ్మతి నేతలు స్వరం పెంచుతున్నారు. సిట్టింగ్‌లు, ఆశవాహులు పక్క చూపులు చూడటంతో గందరగోళం నెలకొంది. ఇప్పటికే కొన్ని విషయంలో ప్రభుత్వం వ్యతిరేకత మూటగట్టుకుంది. ఇప్పుడు ఇలా ఒక్కొక్కటిగా సమస్యలు బయటపడుతుండటంతో నేతల్లో కలవరం మొదలైంది.

ఇక పేపర్ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వానికి భారీగా నష్టం తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీ దూకుడు పెంచాయి. రాష్ట్రవ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ కార్యాచరణ సిద్ధం చేస్తుండగా.. నిరుద్యోగ యువతకు మద్దతుగా బీజేపీ రంగంలోకి దిగింది. శుక్రవారం కాంగ్రెస్ చేపట్టిన ఓయూ నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడంతో వారమంతా ఆందోళనలు చేయాలని నిర్ణయించింది కాంగ్రెస్. ఇక బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ నిరసన గళంతో సర్కార్ మీద మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

సీబీఐ తీరుపై సుప్రీం ఫైర్..

న్యూఢిల్లీ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : వైఎస్ వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. దర్యాప్తు వేగంగా సాగటం లేదని.. దర్యాప్తు అధికారులు మార్చాలని కోరుతూ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిర్వహించిన సర్వోన్నత న్యాయస్థానం.. వివేకా హత్య కేసును ఇంకా ఎంత కాలం విచారణ చేస్తారని ప్రశ్నించింది. సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. సీబీఐ తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

స్టేటస్ రిపోర్టులో ఎలాంటి పురోగతి లేదని అసహనం వ్యక్తం చేసింది. తదుపరి దర్యాప్తు పేరుతో ఎంతకాలం సాగదీస్తారని ధర్మాసనం నిలదీసింది. విచారణ అధికారిని మార్చాలని ఆదేశించింది. అయితే రామ్ సింగ్‌ను మాత్రం కొనసాగించాలని తెలిపింది.కేసు అంతా... రాజకీయ దురుద్దేశ్యంతో కూడినదేనని రిపోర్ట్‌లో రాశారని

స్టాప్ టీబీ పార్టనర్‌షిప్ 36వ బోర్డ్ మీటింగ్‌కు అధ్యక్షత వహించిన డాక్టర్ మన్సుఖ్ మాండవియా

న్యూఢిల్లీ, మార్చి 27:"భారతదేశంలో టిబిని అంతం చేయడానికి గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తిరుగులేని నిబద్ధతను మేము చూశాము. టీబీ కి వ్యతిరేకంగా సహకార పోరాటంలో మేము ముందు ఉండి నాయకత్వం వహించడానికి, గ్లోబల్ సౌత్ వాయిస్‌గా ఉండటానికి సిద్ధంగా ఉన్నాము" అని ఈ రోజు ఇక్కడ స్టాప్ టీబీ పార్టనర్‌షిప్ 36వ బోర్డు మీటింగ్‌లో ప్రసంగిస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు. ఆయనతో పాటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ కూడా పాల్గొన్నారు. డాక్టర్ మాండవియ మాట్లాడుతూ, "భారతదేశం జి20 ప్రెసిడెన్సీ క్రింద 3 ముఖ్యమైన ఆరోగ్య ప్రాధాన్యతలను గుర్తించింది. ఇవన్నీ సార్వత్రిక ఆరోగ్య కవరేజీపై దృష్టి సారించాయి. టీబీ నిర్మూలనకు మా ప్రతిస్పందనకు సంబంధించినవి. "కేస్ ఫైండింగ్, మ్యాథమెటికల్ మోడలింగ్, డిజిటల్ ఇంటర్వెన్షన్స్, నిఘాలో ఆవిష్కరణల ద్వారా క్షేత్ర స్థాయిలో చాలా అసాధారణమైన పని జరుగుతోంది" అని ఆయన అన్నారు. "ఇటువంటి మంచి పద్ధతులను పునరావృతం చేయడానికి ఇతర దేశాలతో సాంకేతిక సహాయాన్ని పంచుకోవడానికి భారతదేశం సంతోషంగా ఉంటుంది" అని ఆయన అన్నారు.

కోవిడ్ నుండి పుంజుకోవడమే కాకుండా ప్రపంచంలో ఒక రకమైన ఉద్యమంగా మారిన ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ వంటి వినూత్న వ్యూహాలను కూడా తీసుకురావడానికి కృషి జరుగుతోందని డాక్టర్ మాండవ్య నొక్కి చెప్పారు. టీబీని అంతమొందించేందుకు సంఘాలను చైతన్యవంతం చేసేందుకు కార్యాచరణకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

వ్యాధికి వ్యతిరేకంగా ప్రపంచ పోరాటంలో టీబీ వ్యాక్సిన్ కీలకమైన ప్రాముఖ్యతను ప్రస్తావించిన కేంద్ర ఆరోగ్య మంత్రి, ఈ ఏడాది సెప్టెంబర్‌లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్‌పై యూఎన్ అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ విషయాన్ని చర్చించాలని కోరారు. "టిబి వ్యాక్సిన్ అత్యవసరం'' అని ఆయన ఉద్ఘాటించారు. దాని అభివృద్ధిని వేగంగా ట్రాక్ చేయడం, తయారీ సామర్థ్యాలను విస్తరించడం, సులభంగా యాక్సెస్‌లో దేశాలకు సహాయం చేయడం కూడా చాలా ముఖ్యం అని డాక్టర్ మాండవ్య సూచించారు.

''టిబిని నిర్మూలించడంలో భారతదేశానికి కీలక పాత్ర ఉంది, ఎందుకంటే భారతదేశం పురోగతి ప్రపంచాన్ని నడిపిస్తుంది" అని స్టాప్ టీబీ పార్ట్నర్షిప్ డైరెక్టర్ డాక్టర్ లూసికా డిటియు ఉద్ఘాటించారు. భారతదేశం "వారి ని-క్షయ్ డేటాతో చాలా అధునాతన మోడలింగ్ చేస్తున్నందుకు" ఆమె ప్రశంసించారు. "ప్రజలకు ఆరోగ్య సంరక్షణను చేరువ చేసేందుకు వారి ఆవిష్కరణలు, ఆలోచనలు, వ్యూహాలు ప్రపంచం మొత్తం అనుకరించగలవు'' అని ఆమె పేర్కొంది.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శిశ్రీమతి రోలీ సింగ్, , డబ్ల్యూహెచ్ఓ సౌత్-ఈస్ట్ ఏషియన్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్, స్టాప్ టీబీ పార్టనర్‌షిప్ వైస్-చైర్ ఆస్టిన్ అరింజ్ ఒబిఫునా ; ఆరోగ్య మంత్రిత్వ శాఖ సయుక్త కార్యదర్శి డాక్టర్ అశోక్ బాబు, ; సెంట్రల్ టిబి విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజేంద్ర జోషి, ఆరోగ్య మంత్రిత్వ శాఖ; డాక్టర్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, సెంట్రల్ టిబి విభాగం, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

-బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి కడియం శ్రీహరి

నల్లగొండ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి కడియం శ్రీహరిఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుకార్యకర్తలకు పిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గ వేములపల్లి మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కులాలు, మతాల మధ్య చిచ్చు రగిల్చేందుకు కొందరు వస్తారని వారిని నమ్మవద్దని కోరారు. శ్రుతి మించుతున్న బీజేపీదుర్మార్గాలను బీఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థులకు ఏ మాత్రం లేవని పేర్కొన్నారు.పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్నాయకత్వంలో తొమిదేండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు . బీఆర్ఎస్ దేశానికే రోల్ మాడల్ గా నిలిచిందన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులను కేంద్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం ఏవిధంగా ఉపయోగించుకుంటున్నదో ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశంలో త్వరలో రైతుల తుఫాన్ రాబోతుంది: బీఆర్ఎస్ అధినేత కెసిఆర్

కాందార్ లోహ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశంలో త్వరలో రైతుల తుఫాన్ రాబోతున్నదని, దాన్నెవరూ ఆపలేరని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్రమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మహారాష్ట్ర కాందార్ లోహలో జరిగిన బీఆర్ఎస్ పబ్లిక్ మీటింగ్‌లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు జన్మనిచ్చిన మరాఠా పుణ్యభూమికి ప్రణామం. పార్టీలో చేరుతున్న నేతలకు హృదయపూర్వక స్వాగతం. లోహ సబకు తరలివచ్చిన ప్రజలు, రైతులకు ధన్యవాదాలు. నాందేడ్ వాసుల ప్రేమ కారణంగా ఇక్కడే రెండో సభ నిర్వహిస్తున్నాం. దేశంలో త్వరలో తుఫాన్ రాబోతోంది. దాన్నెవరూ ఆపలేరు. కేసీఆర్‌కు ఇక్కడేం పని అని మాజీ సీఎం ఫడ్నవీస్ అంటున్నారు. భారత పౌరుడిగా ప్రతీ రాష్ట్రానికి వెళ్తా. తెలంగాణలో రైతుబంధు, 24 గంటలు కరెంటు అందిస్తున్నాం.

అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రలో దళితబంధు అమలు చేయాలి..

తెలంగాణలో ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్నాం. తెలంగాణలో రైతులకు రూ.5లక్షల రైతుబీమా ఇస్తున్నాం. పూర్తిగా పంట కొంటున్నాం. తెలంగాణ తరహా అభివృద్ధి ఫడ్నవీస్ చేస్తే నేను మహారాష్ట్ర రానని ప్రకటిస్తున్నా. తెలంగాణ తరహా పథకాలు మహారాష్ట్రలో అమలు చేయనంత వరకు నేను వస్తూనే ఉంటా. మహారాష్ట్రలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో దళితబంధు ఇస్తున్నాం. మహారాష్ట్రలోనూ దళితబంధు అమలు చేస్తేను రానని ప్రకటిస్తున్నా. అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రలో దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా. మహారాష్ట్ర రైతుల సమస్యలు పరిష్కరించండి నేను మహారాష్ట్ర రాను. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా పేదల బతుకులు మారలేదు. కాంగ్రెస్, బీజేపీలతో మన బతుకులు మారాయా?. రెండు పార్టీల పాలనలో రైతుల పరిస్థితి ఎందుకు మారలేదు ? నేను చెప్పేది నిజమో అబద్ధమో మీరో ఆలోచించండి.

మహారాష్ట్రలో ప్రతి ఎకరానికి నీరందిస్తాం..

అమెరికా, చైనా కంటే నాణ్యమైన భూమి మనకు ఉంది. కాంగ్రెస్ 54 సంవత్సరాలు, బీజేపీ 14 ఏళ్లు పాలించి ఏం చేశాయి? ఏటా 50వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా, గోదావరి నిధులు ఉన్నా రైతులకు ఎందుకు మేలు జరుగట్లేదు? మహారాష్ట్రలో సాగు, తాగునీరు చాలాచోట్ల అందుబాటులో లేదు. మన కండ్ల ముందే నీరు సముద్రంలో కలిసిపోతుంది. ఎంత మంది పాలకులు మారినా ప్రజల తలరాతలు మారలేదు. నేతలు తలచుకుంటే దేశం లో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు. మహారాష్ట్రలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం. మహారాష్ట్రలో ప్రతి ఎకరానికి రూ.10వేలు ఇచ్చే వరకు కొట్లాడుతాం. దేశంలో సమృద్ధిగా సహజ వనరులున్నాయి. దేశంలో 360 బిలియన్ టన్నుల బొగ్గు ఉంది. దేశంలో ఉన్న బొగ్గుతో 24 గంటలు సులభంగా విద్యుత్ సులభంగా ఇవ్వొచ్చు. 125 ఏళ్ల పాటు విద్యుత్ ఇచ్చేంత బొగ్గు మన దగ్గర ఉంది. అయినా ఎందుకు విద్యుత్ ఇవ్వలేకపోతున్నారు. పీఎం కిసాన్ కింద కేంద్రం కేవలం రూ.6వేలు మాత్రమే ఇస్తుంది. పీఎం కిసాన్ కింద రైతులకు కనీసం రూ.10వేలు ఇవ్వాలి. ఉల్లి, చెరుకు రైతులు ధరల కోసం ఏటా పోరాడాల్సిందేనా? ఇది రాజకీయ సభ కాదు. బతుకులపై ఆలోచన సభ. యూపీ, పంజాబ్‌లో నేతల మాయమాటలకు మోసపోయాం' అన్నారు.

దిల్లీ-ధర్మశాల-దిల్లీ ఇండిగో విమానాన్ని జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ, మార్చి 27:దిల్లీ-ధర్మశాల-దిల్లీ మొదటి ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం ఈరోజు ప్రారంభమైంది. కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సిందియా, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ వి.కె.సింగ్ జెండా ఊపి విమాన ప్రయాణాన్ని ప్రారంభించారు.

ఇండిగో విమానం ద్వారా హిమాచల్‌ప్రదేశ్‌కు అనుసంధానాన్ని పెంచినందుకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు శ్రీ అనురాగ్ ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. పర్వత ప్రాంత రాష్ట్రానికి వెళ్లకపోతే ఇండిగో నిజమైన జాతీయ విమానయాన సంస్థగా నిలవదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఠాకూర్ పెద్ద విమానాశ్రయం కోసం ఒక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భారతదేశం నలుమూలల నుంచి హిమాచల్‌కు వచ్చే ప్రయాణీకులు మొదట దిల్లీ వెళ్లి, అక్కడి నుంచి అనుసంధాన విమానం ఎక్కాల్సివస్తోందని చెప్పారు. ధర్మశాలలో ఒక పెద్ద విమానాశ్రయాన్ని నిర్మిస్తే ప్రయాణీకులకు అంతరాయం లేని ప్రయాణం అందుతుందన్నారు.

దేశంలో విమానాశ్రయ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరించిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీదేనని శ్రీ ఠాకూర్ చెప్పారు. తక్కువ కాలంలోనే ఈ సంఖ్య 74 నుంచి 140కి చేరిందని వెల్లడించారు. హవాయ్ చెప్పుల్లో తిరిగే ప్రజలు ఉడాన్ పథకం వల్ల హవాయి జహాజ్‌లో (విమానం) ప్రయాణించవచ్చని అన్నారు.

విమానాశ్రయం అందిస్తున్న సేవల గురించి మాట్లాడిన శ్రీ ఠాకూర్, ధర్మశాల విమానాశ్రయం ఐదు జిల్లాలను కలుపుతుందని, రాష్ట్రంలోని సగం జనాభాకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తోందని అన్నారు. ఈ ఒక్క ఇండిగో విమానం హిమాచల్ ప్రదేశ్‌లోని సగం ప్రాంతాలను, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుందని వెల్లడించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర సహాయ మంత్రి జనరల్ వి.కె.సింగ్, ధర్మశాల విమానాశ్రయం 1990లో మొదటి విమానాన్ని చూసిందని, ఆ తర్వాత కార్యకలాపాలు పెరిగాయని, ఇప్పుడు 1376 మీటర్ల రన్‌వే ఉందని వెల్లడించారు. స్థలం అనుకూలిస్తే రన్‌వేను మరింత పొడిగించవచ్చని వివరించారు. దలైలామా ఉన్నందున విమానాశ్రయంలో రద్దీ పెరుగుతుంది, వాయవ్య హిమాచల్‌ప్రదేశ్‌కు వాయు అనుసంధానతను అందిస్తుంది, ఈ రాష్ట్రానికి ఎక్కువ మంది పర్యాటకులను తీసుకువస్తుంది, తద్వారా రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు.

పౌర విమానయాన రంగంలో గత 65 ఏళ్లలో సాధించని వృద్ధిని 48 విమానాశ్రయాలు, వాటర్‌డ్రోమ్, హెలీపోర్ట్‌ల ఏర్పాటు ద్వారా గత 9 ఏళ్లలో సాధించామని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సిందియా చెప్పారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో ఈ సంఖ్యను 200 దాటించాలన్న లక్ష్యంతో మంత్రిత్వ శాఖ పనిచేస్తోందని వివరించారు. ఈ ప్రయత్నంలో భాగంగా, మెట్రో నగర విమానాశ్రయాలతో పాటు చివరి మైలును కూడా అనుసంధానించే చిన్న విమానాశ్రయాలకు కూడా సమాన ప్రాముఖ్యత ఇస్తామని వెల్లడించారు.

రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ చేస్తున్న కృషిని సిందియా కొనియాడారు. ఆయన కృషి ఫలితంగానే ధర్మశాల నేడు ప్రాంతీయ, జాతీయ క్రికెట్ మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌కు ఆతిథ్యం ఇస్తోందని అన్నారు. ధర్మశాల స్టేడియం ప్రపంచంలోనే అత్యుత్తమం అని అన్నారు. ఆర్థిక కార్యకలాపాల్లో రాష్ట్రం పుంజుకునేలా క్రికెట్ చేసిందని, ఈ ఘనత కూడా అనురాగ్ ఠాకూర్‌కే చెందుతుందంటూ అభినందించారు.

ధర్మశాల విమానాశ్రయం విస్తరణ కోసం శ్రీ అనురాగ్ ఠాకూర్ చేసిన అభ్యర్థనను మంత్రి అంగీకరించారు, ఇందుకోసం రెండు-దశల ప్రణాళికపై తన మంత్రిత్వ శాఖ ఇప్పటికే పని చేస్తోందని చెప్పారు. రన్‌వేను 1900 మీటర్లకు పొడిగించడంతో పాటు టర్బోప్రాప్ విమానాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడపడానికి వీలు మొదటి దశ కల్పిస్తుంది. రెండో దశలో భాగంగా, బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఏ320లను విమానాశ్రయంలో దించాలన్న లక్ష్యంతో రన్‌వేను 3110 మీటర్లకు పొడిగించడం జరుగుతుందని వివరించారు.

తన మంత్రిత్వ శాఖ రాష్ట్రంలో సాధించిన ఇతర విజయాల గురించి కూడా సిందియా వివరించారు. సిమ్లా విమానాశ్రయంలో రన్‌వే పునరుద్ధరణ పూర్తయిందని, మండి వద్ద గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి స్థల అనుమతులు అందాయని చెప్పారు. రాష్ట్రంలో పౌర విమానయాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని సిందియా పునరుద్ఘాటించారు.

"పౌర విమానయాన రంగంలో ప్రజాస్వామ్యీకరణ పూర్తయింది, విమానాలు ఎగరడం మాత్రమే చూసినవాళ్లు నేడు వాటిలో ఎక్కి ఎగురుతున్నారు" అని చెప్పిన మంత్రి, ఉడాన్ పథకం రూపంలోని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత వల్ల ఒక కోటి 15 లక్షల మంది భారతీయ విమాన ప్రయాణికుల సంఖ్యకు జత కలిశారని చెప్పారు.

ఉడాన్ కింద హిమాచల్ రాష్ట్రానికి 44 మార్గాలకు అనుమతులు అందాయి, వాటిలో 22 ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో, 2013-14లో వారానికి 40 విమాన రాకపోకల సంఖ్య ఇప్పుడు 110కి పెరిగిందని, 9 సంవత్సరాల్లో 175% వృద్ధి కనిపించిందని మంత్రి చెప్పారు. ధర్మశాలలో, 2013-14లో వారానికి 28గా ఉన్న విమానాల రాకపోకల సంఖ్య గత 9 ఏళ్లలో 110% పెరిగి నేడు 50కి చేరుకుందన్నారు.

హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రా పార్లమెంటు సభ్యుడు శ్రీ కిషన్ కపూర్ కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు వాయు అనుసంధానతను అందించడంలో ఈ విమానం ఒక పెద్ద మైలురాయిగా అభివర్ణించారు. కొవిడ్-19 మహమ్మారి సమయంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కార్యకలాపాలు విపరీతంగా తగ్గాయని, ఇప్పుడు పునరుద్ధరణ కనిపిస్తోందని వెల్లడించారు. ధర్మశాలకు రాకపోకలు సాగించే విమానాల సంఖ్యను మరింత పెంచే అంశాన్ని పరిశీలించాలని శ్రీ కపూర్ పౌర విమానయాన మంత్రిత్వ శాఖను అభ్యర్థించారు.

ఇండిగో ఎయిర్‌లైన్స్ దిల్లీ నుంచి ధర్మశాలకు ప్రతిరోజూ విమానాలను నడుపుతుంది. దీంతో, ఇండిగో రోజువారీ విమాన ప్రయాణాల సంఖ్య 1795కి పెరిగింది, ఈ ప్రాతిపదికన ప్రపంచంలోని ఏడో అతి పెద్ద విమానయాన సంస్థగా నిలిచింది.

రాజకీయాల్లోకి సుష్మాస్వరాజ్ కుమార్తె...

న్యూఢిల్లీ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర మాజీమంత్రి దివంగత సుష్మాస్వరాజ్ కుమార్తె మన్సూరి స్వరాజ్ సోమవారం రాజకీయ రంగప్రవేశం చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి అయిన సుష్మాస్వరాజ్ వారసురాలిగా ఆమె బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్ గా నియమితులయ్యారు. విద్యాధికురాలైన బన్సూరి స్వరాజ్ వార్ విక్ యూనివర్శిటీలో? ఇంగ్లీషు సాహిత్యంలో డిగ్రీ చదివారు. అనంతరం ఈమె లండన్ బీపీపీ లా స్కూలులో న్యాయవిద్యను అభ్యసించారు.బారిస్టర్ లా పూర్తి చేసిన బన్సూరి అక్స్ ఫర్డ్ యూనివర్శిటీలో మాస్టర్స్ చేశారు. రియల్ ఎస్టేట్, టాక్స్, అంతర్జాతీయ వాణిజ్య ఆర్బిట్రేషన్లు, క్రిమినల్ కేసులను వాదిస్తున్న బన్సూరి హర్యానా రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్‌గా కూడా పనిచేస్తున్నారు. సుష్మా స్వరాజ్ వారసురాలిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన బన్సూరి స్వరాజ్ వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగుతారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

7 కొత్త మొబైల్ మెడికల్ 104 వాహనాల ప్రారంభం

తిరుపతి, మార్చి 27:రాష్ట్రవ్యాప్తంగా పేదవారికి కూడా ఆధునిక వైద్యం ఉచితంగా అందించే క్రమంలో జిల్లా కు అదనంగా 7మొబైల్ మెడికల్ యూనిట్ల 104 అంబులెన్సు లకు సోమవారం ప్రారంభోత్సవం జరిగింది. ప్రస్తుతం ఉన్న 32 వాహనాలకు తోడుగా అదనంగా నేడు అందిన మరో 7కొత్త 104 వాహనాలను తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నగర మేయర్ శిరీష లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ.. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా జిల్లాలోని 436 విలేజ్ హెల్త్ క్లినిక్ ల పరిధిలోని, ప్రతి సచివాలయ పరిధిలో నెలకు రెండుసార్లు 104 వాహనాలు పర్యటించి వైద్య సేవలు అందిస్తున్నాయని తెలిపారు.

పి హెచ్ సి కి చెందిన ఒక డాక్టర్ 104 వాహనంతో వెళ్లి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద ఉదయం ఓ పి నిర్వహించి, పరీక్షలు చేపట్టి మందులు అందిస్తారని తెలిపారు. మధ్యాహ్నం డాక్టర్ పాఠశాలలు, అంగన్వాడీలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారని, ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సలు పొంది ఇంటివద్ద కే పరిమితమైన పేషంట్లకు, వయోభారంతో, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటి వద్దే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బాలాజీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీహరి, 104 జిల్లా కోఆర్డినేటర్ శేషశయనా రెడ్డి, డాక్టర్ ఛత్ర ప్రకాష్, ఎంఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అర్బన్ పిహెచ్ సి డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని ఫేక్ సర్టిఫికెట్లు.. రాష్ట్రపతి, సుప్రీంకోర్టుకు కూన ఫిర్యాదు

శ్రీకాకుళం, మార్చి 27 : రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా ఉన్న తమ్మినేని సీతారాం ఆ పదవికి తీరని కళంకం తెచ్చారని, డిగ్రీ పూర్తి చేయకుండానే ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న మహాత్మా గాంధీ లా కళాశాలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులు ఎలా చేరారని మాజీ విప్, తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు కూన రవికుమార్ ప్రశ్నించారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల లా కోర్సులో చేరాలంటే తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేయాలని తెలిపారు. అయితే 2019 మార్చి నెలలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసినప్పుడు తమ్మినేని సీతారాం ఎన్నికల కమిషన్ కు ఇచ్చిన ఎఫిడవిట్టులో తాను డిగ్రీ డిన్ కంటిన్యూ అని రాశారని, అయితే అదే సంవత్సరం ఆగస్టులో లా కళాశాలలో ఆయన చేరేందుకు దరఖాస్తు చేశారని రవికుమార్ తెలిపారు.డిగ్రీ పూర్తి చేయకుండా ఉన్న తమ్మినేని లా కోర్సు చేసేందుకు ఎటువంటి సర్టిఫికెట్లు అందజేశారని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ డిగ్రీ పూర్తి చేసిన సర్టిఫికెట్లు సమర్పించినా అవి నకిలీ సర్టిఫికెట్ లే అని రవికుమార్ తెలిపారు. ఫోర్జరీ సర్టిఫికెట్లతో లా కళాశాలలో చేరిన తమ్మినేని సీతారాం స్పీకర్ పదవిని అగౌరవపరిచారని, అటువంటి వ్యక్తి ఆ పదవిలో కొనసాగే హక్కులేదని తెలిపారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తాను రాష్ట్రపతికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, రాష్ట్ర గవర్నర్ కు, హైకోర్టుకు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ వ్యవహారంలో శాసనసభ స్పీకర్ ప్రతిష్టను పెంచేలా చేయాలంటే తక్షణమే స్పీకర్ పదవి నుంచి తమ్మినేనిని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పీఎంజే బాబు, సింతు సుధాకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కరించాలి

మెదక్, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్,రమేష్, డిఆర్ డిఓ శ్రీనివాస్ లతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 59 విజ్ఞప్తులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, ధరణి , ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్లకు సంబంధించి విజ్ఞప్తులు అధికంగా వచ్చాయి. జప్తి శివనూరుకు చెందిన వికలాంగురాలు హారతి త్రిచక్ర సైకిల్ కొరకు అభ్యర్థించగా వెంటనే అందజేయవలసినదిగా జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిని ఆదేశించారు. కాగా పంచాయతీ రాజ్, మునిసిపల్ , విద్య తదితర శాఖలకు సంబంధించి వచ్చిన విజ్ఞప్తులతో పాటు విదేశీ విద్య కొరకు ఆర్థిక సహాయం అందించాలని, ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరింప దగిన వాటిపై వెంటనే చర్య తీసుకోవాలని, మిగతా వినతులపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అనంతరం అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ ఆర్థిక సంవత్సరం గడవు ముగింపుకు మూడు రోజులే ఉన్నందున నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించాలని, స్వయం సహాయక సంఘాలకు వెంటనే బ్యాంకు లింకేజి అందేలా చూడాలన్నారు. మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కేంద్రాలను, కంటి వెలుగు శిబిరాలను సందర్శించి ఎక్కువ సంఖ్యలో వినియోగించుకునేలా పర్యవేక్షించాలని మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. అదేవిధంగా ఈ నెలాఖరు వరకు సి.ఏం. ఆర్. రైస్ ఎఫ్.సి.ఐ. కి అందించుటకు గడవు ఉన్నందున ప్రతి రోజు రైస్ మిల్లులను సందర్శించి రోజు 10 వేల టన్నుల సి.ఏం. ఆర్. రైస్ జిల్లానుండి పంపేలా చూడాలని లేకుంటే రబి లో ధాన్యం కేటాయింపబడదని మిల్లర్లకు తెలపాలని అన్నారు. 10 వ తరగతి ప్రత్యేక తరగతులను కూడా రోజు పర్యవేక్షిస్తు నివేదిక అందించాలని అన్నారు. ఏప్రిల్ 3 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాటు చేసిన 69 పరీక్ష కేంద్రాలలో ఫర్నీచర్ , మంచి నీటి సదుపాయం, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని, ప్రహరీ గోడ లేని పాఠశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వీటిపై ఈ నెలాఖరు నాటికి నివేదిక అందించాలని జిల్లా విద్యాశాఖాదికారిని ఆదేశించారు .

సోమవారము నాడు ఏ ఐ సి సి పిలుపు మ

కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్‌లో శ్రీ మధుసూదన్ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు కర్ణాటక లోని చిక్కబళ్లాపూర్ లో శ్రీ మధుసూదన్ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎస్ ఎం ఎస్ ఐ ఎం ఎస్ ఆర్) ను ప్రారంభించారు. ఎస్ ఎం ఎస్ ఐ ఎం ఎస్ ఆర్ అందరికీ వైద్య విద్య , నాణ్యమైన వైద్య సంరక్షణను మూర్తి ఉచితంగా 2023 విద్యాసంవత్సరం నుంచి ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయి.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఆధునిక నవీన భారత దేశ శిల్పులలో ఒకరైన సర్ ఎం.ఎం.విశ్వేశ్వరయ్య జన్మస్థలం చిక్ బల్లాపూర్ అని, ఆయన సమాధికి నివాళులు అర్పించడానికి, ఆయన మ్యూజియాన్ని సందర్శించే అవకాశం లభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఈ పుణ్యభూమి ముందు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. సర్ విశ్వేశ్వరయ్య కొత్త ఆవిష్కరణలతో ముందుకు రావడానికి, రైతులు, సాధారణ ప్రజల కోసం కొత్త ఇంజనీరింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి చిక్ బల్లాపూర్ భూమి ప్రేరణ అని ఆయన ఉద్ఘాటించారు.

సత్యసాయి గ్రామ్ ఒక అద్భుతమైన సేవా సమూనా అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. విద్య, ఆరోగ్య కార్యక్రమాల ద్వారా సంస్థ చేపడుతున్న మిషన్ ను ఆయన ప్రశంసించారు. నేడు వైద్య కళాశాల ప్రారంభోత్సవం ఈ మిషన్ ను మరింత బలోపేతం చేసిందని ఆయన అన్నారు.

అమృత్ కాల సమయంలో దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని చేసిన తీర్మానాన్ని ,ఇంత తక్కువ సమయంలో ఇంత భారీ సంకల్పం చేసుకోవడంలో ప్రజల్లో ఉన్న ఉత్సుకతను ప్రధాని ప్రస్తావించారు. ఇందుకు "సబ్ కా ప్రయాస్ అనే బలమైన, దృఢమైన, సమర్థవంతమైన సమాధానం ఒక్కటేఉందని అన్నారు. దేశ ప్రజల లో ప్రతి ఒక్కరి కృషి ద్వారా ఇది ఖచ్చితంగా సాకారమవుతుంది" అని ప్రధాన మంత్రి తన పేర్కొన్నారు.

'విక్షిత్ భారత్' ను సాధించే ప్రయాణంలో సామాజిక, మత సంస్థల పాత్రను, సాధువులు, ఆశ్రమాలు, మఠాల గొప్ప సంప్రదాయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సామాజిక, ధార్మిక సంస్థలు, విశ్వాసం, ఆధ్యాత్మిక అంశాలతో పేదలు, దళితులు, వెనుకబడినవారు, ఆదివాసీలకు సాధికారత కల్పిస్తున్నాయని అన్నారు. .

మీ సంస్థ చేస్తున్న కృషి 'సబ్ కా ప్రయాస్' స్ఫూర్తిని బలపరుస్తుంది' అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

శ్రీసత్యసాయి విశ్వవిద్యాలయం నినాదం 'యోగ కర్మసు కౌశలం' అంటే కర్మలో నైపుణ్యం అంటే యోగా అని అర్థం అని ప్రధాన మంత్రి వివరించారు. వైద్యరంగంలో ప్రభుత్వ కృషితో శ్రీ మోదీ ఆ విషయాన్ని వివరించారు. 2014కు ముందు దేశంలో 380 కంటే తక్కువ మెడికల్ కాలేజీలు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 650కి పెరిగిందన్నారు. ఒకప్పుడు అభివృద్ధిలో వెనుకబడిన ఆకాంక్షిత జిల్లాల్లో 40 మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేశామన్నారు.

గడచిన తొమ్మిదేళ్లలో దేశంలో మెడికల్ సీట్ల సంఖ్య రెట్టింపు అయిందని ప్రధాని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో దేశం తయారు చేసే. వైద్యుల సంఖ్య స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారత్ లో తయారైన వైద్యుల సంఖ్యతో సమానంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో చేపట్టిన అభివృద్ధి ఫలాలను కర్ణాటక కూడా పొందుతోందని, దేశం లోని సుమారు 70 మెడికల్ కాలేజీలు కర్ణాటక రాష్ట్రం లో ఉన్నాయని, చిక్ బల్లాపూర్ లో ఈ రోజు ప్రారంభించిన మెడికల్ కాలేజీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయత్నాలకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్ లో భాగంగా దేశంలోని 150కి పైగా నర్సింగ్ ఇన్ స్టిట్యూట్ లను అభివృద్ధి చేయాలని తీసుకున్న నిర్ణయం నర్సింగ్ రంగంలో యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తుందన్నారు.

వైద్య విద్యలో భాష సవాలును ప్రస్తావిస్తూ, వైద్య విద్యలో స్థానిక భాషలను ప్రోత్సహించడానికి గతంలో తగిన ప్రయత్నాలు జరగలేదని విచారం వ్యక్తం చేశారు. గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాలకు చెందిన యువత వైద్య, ఇంజినీరింగ్ వృత్తుల్లో చోటు దక్కించుకోవడాన్ని ఈ రాజకీయ పార్టీలు ఇష్టపడటం లేదని ఆయన అన్నారు.

"అయితే మా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తోంది. కన్నడతో సహా అన్ని భారతీయ భాషల్లో వైద్య విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించింది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

దేశంలో చాలా కాలంగా పేదలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణించే ఆచారం కొనసాగుతోందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు సేవ చేయడమే అత్యున్నత కర్తవ్యంగా తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. 'పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. జన ఔషధి కేంద్రాలు లేదా తక్కువ ధరల మందుల ఉదాహరణను ఆయన వివరించారు. నేడు దేశవ్యాప్తంగా సుమారు 10,000 జన ఔషధి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 1000 కి పైగా కర్ణాటకలో ఉన్నాయని తెలియజేశారు. ఇలాంటి చొరవతో పేదలు మందుల పై వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకోగలిగారని ఆయన అన్నారు.

పేదలు వైద్యం కోసం ఆసుపత్రుల వ్యయాన్ని భరించలేని గత పరిస్థితులను కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ప్రస్తుత ప్రభుత్వం పేదల ఈ దుస్థితిని గమనించి ఆయుష్మాన్ భారత్ యోజనతో దానిని పరిష్కరించిందని, ఇది పేద కుటుంబాలకు ఆసుపత్రుల తలుపులు తెరిచిందని ఆయన చెప్పారు. కర్ణాటకలో కూడా లక్షలాది మంది ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, పేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. గుండె శస్త్రచికిత్స, వెూకాలి మార్పిడి, డయాలిసిస్ వంటి ఖరీదైన శస్త్రచికిత్స విధానాలను ఉదాహరణలుగా చూపిన ప్రధాని, ఖరీదైన ఫీజులను తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుందని గుర్తు చేశారు.

"ఆరోగ్య సంబంధిత విధానాలలో తల్లులు సోదరీమణులకు మేము అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మన తల్లుల ఆరోగ్యం, పోషణ మెరుగుపడినప్పుడు మొత్తం తరం ఆరోగ్యం మెరుగుపడుతుందని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, మరుగుదొడ్ల నిర్మాణం, ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం, ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందించడం, ఉచిత శానిటరీ ప్యాడ్లు అందించడం, పౌష్టికాహారం కోసం నేరుగా బ్యాంకుకు డబ్బు పంపడం వంటి పథకాలను ఉదాహరణగా పేర్కొన్నారు రొమ్ము కేన్సర్ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు ప్రారంభ దశలోనే ఇలాంటి వ్యాధులను పరీక్షించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 9,000కు పైగా హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మై ని, ఆయన బృందాన్ని ప్రధాన మంత్రి అభినందించారు.

ఎ ఎస్ ఎం లు, ఆశా వర్కర్లను బలోపేతం చేసి సాధికారత కల్పిస్తున్న కర్ణాటక ప్రభుత్వాన్ని ప్రధాని ప్రశంసించారు. కర్ణాటకలో 50 వేల మంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, లక్ష మంది రిజిస్టర్డ్ నర్సులు, హెల్త్ వర్కర్లకు అధునాతన పరికరాలు అందజేశామని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు.

ఆరోగ్యంతో పాటు మహిళల ఆర్థిక సాధికారతపై డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పూర్తి దృష్టి సారించిందని ప్రధాని చెప్పారు. కర్ణాటకను పాలు, పట్టు (మిల్క్ అండ్ సిల్క్) భూమిగా అభివర్ణించిన ప్రధాన మంత్రి, పశువుల పెంపకం కోసం కిసాన్ క్రెడిట్ కార్డు, 12 వేల కోట్ల వ్యయంతో పశువులకు భారీ వ్యాక్సినేషన్ డ్రైవ్ గురించి తెలియజేశారు. పాడిపరిశ్రమ సహకార సంఘాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కూడా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గ్రామాల్లోని మహిళల స్వయం సహాయక బృందాలకు కూడా సాధికారత కల్పిస్తున్నామని ప్రధాని తెలిపారు. దేశం ఆరోగ్యంగా ఉన్నప్పుడు, 'సబ్ కా ప్రయాస్' అభివృద్ధికి అంకితమైనప్పుడు, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని మనం వేగంగా సాధిస్తాము" అని ఆయన అన్నారు.

భగవాన్ సాయిబాబాతో, సంస్థాన్ తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. "నేను ఇక్కడ అతిథిని కాదు, నేను ఈ ప్రదేశం , భూమిలో భాగం. నేను మీ మధ్యకు వచ్చిన ప్రతిసారీ బంధం బలపడుతూ ఉంటుంది. హృదయంలో బలమైన బంధాల కోరిక ఉద్భవిస్తుంది", అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై, శ్రీ సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ చైర్మన్ డాక్టర్ సి.శ్రీనివాస్, సద్గురు మధుసూదన్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, అందుబాటు ధరల్లో ఆరోగ్య సంరక్షణను అందించడానికి సహాయ పడే చొరవలో, శ్రీ మధుసూదన్ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎస్ ఎం ఎస్ ఐ ఎం ఎస్ ఆర్) ను ప్రధాన మంత్రి ప్రారంభించారు. చిక్కబళ్లాపూర్ లోని ముద్దెనహల్లిలోని సత్యసాయి గ్రామంలో శ్రీ సత్యసాయి యూనివర్శిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ దీన్ని స్థాపించింది. వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణను వ్యాపార దృష్టి లేకుండా ఒక గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటైన ఎస్ఎమ్ఎస్ఐఎమ్ఎస్ఆర్ అందరికీ వైద్య విద్య , నాణ్యమైన వైద్య సంరక్షణను మూర్తి ఉచితంగా అందిస్తుంది. 2023 విద్యాసంవత్సరం నుంచి ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయి.

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

మహబూబాబాద్, మార్చి 27(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు ప్రదానం చేయడం జరిగింది. జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి హాజరై , ఎంపిక చేసిన ఆయా పంచాయతీలోని సర్పంచులకు,కార్యదర్శులకు వారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 విభాగాలలో కేటగిరి వారిగా పరిశీలన జరిపి ప్రతిభ కనబరిచిన స్థానాల్లో నిలిచిన గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని, జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. సర్పంచులు, కార్యదర్శులు ప్రభుత్వానికి సంబంధించిన ఏ కార్యక్రమాన్నైనా సమన్వయంతో ఎంపీడీవో , ఎంపీవో సూచనల మేరకు పని చేస్తూ ఉత్తమ గుర్తింపు తెచ్చారని అన్నారు. ప్రధానంగా జాతీయ గ్రామపంచాయతీ అవార్డుల్లో గంట్లకుంట గ్రామ పంచాయతీకి రెండు అవార్డులు, వడ్డే కొత్తపల్లి గ్రామపంచాయతీకి మూడో అవార్డులు రావడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఖుర్షిద్, ఎమ్మార్వో రమేష్ బాబు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ,ఎస్ బీఎం శ్రావణ్ కుమార్, రవికుమార్ , గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్, వడ్డే కొత్తపల్లి సర్పంచ్ నెమురుగొమ్ముల ప్రవీణ్ రావు, శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీలు ఎదునూరి శ్రీనివాస్, రవీందర్ నాయక్, కార్యదర్శులు వెంకన్న, గూబ అశోక్ ,శివరాత్రి మురళి, రాజు, పరమేశ్వర్, రవికుమార్, గీత ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

పోరాట పటిమతో ముందుకు సాగాలి

-బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

ఖమ్మం మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); యావత్ తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అయినటువంటి తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమం కోసం సుమారు 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారని మరి ఏదైతే ఆనాడు నీళ్లు నిధులు నియామకాలు అంటూ పెద్ద ఎత్తున జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులు నిరుద్యోగులు పాత్ర క్రియాశీలకమని వారన్నారు. సోమవారం నాడు స్థానిక ఖమ్మం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ గుండు హరికిషోర్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడేపల్లి కృష్ణమాచారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత 8 సంవత్సరాల అనంతరం ఏసినటువంటి ఒకే ఒక్క నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజ్ తో విద్యార్థుల యొక్క పరిస్థితి అంధకారంలోకి పోయిందని వారు తెలిపారు. టిఎస్పిఎస్సి పేపర్ లీకేజ్ సంబంధించినటువంటి వ్యక్తులు ఎంతటి వారైనప్పటికీ వారిని కఠినంగా శిక్షించాలని నష్టపోయిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేశారు. చేగువేరా చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్ ఎంతోమంది మహనీయుల యొక్క స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు రావాలని విద్యార్థులకు అండగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారితో పాటుగా మేమంతా అండగా ఉంటామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పంతంగి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి గుడిద రామకృష్ణ,బీసీ యువజన సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు,సత్తుపల్లి మండల అధ్యక్షుడు పమర్తి నాగేశ్వరరావు గౌడ్,సత్తుపల్లి టౌన్ అధ్యక్షుడు చిల్లపల్లి మాధవరావు,నాయకులు కందిమల్ల సత్యం,వంశీకృష్ణ,సాయి తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు తిరగకముందే కాంగ్రెస్‌కు డీఎస్ రాజీనామా

హైదరాబాద్ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఆదివారం నాడు కాంగ్రెస్ (యూ అనీనిణతీవబబ) గూటికి చేరిన డీఎస్.. ఒక్కరోజు కూడా గడువక ముందే హస్తం పార్టీకి రాజీనామా చేసేశారు. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు డీఎస్ పంపారు.

24 గంటల్లోనే ఏమైందో..!

వాస్తవానికి డీఎస్ చాలా రోజులు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. చివరికి డీఎస్ చేరికకు అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినా.. ఆయన తనయుడు ధర్మపురి సంజయ్ చేరిక ప్రతిపాదనపైన నిజామాబాద్ కాంగ్రెస్ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో డీఎస్ చేరిక వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్న డీఎస్.. గాంధీభవన్‌కు వీల్ చెయిర్‌లోనే వచ్చారు. తన కుమారుడు సంజయ్ రాజకీయ భవిష్యత్తు, తన ఎదుగుదలకు దోహదపడిన కాంగ్రెస్‌లోనే చివరి వరకు కొనసాగాలన్న ఆకాంక్షతో మార్చి 26న పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే పార్టీలో చేరిన కొన్ని గంటల వ్యవధిలోనే తాను రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. దీంతో 24 గంటల్లోనే ఏం జరిగిందో అని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద హాట్ టాపిక్కే నడుస్తోంది.

డీఎస్ లేఖలో ఏముంది..?

'ఈ నెల 26న నా కుమారుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరిన సందర్భంగా, ఆశీస్సులు అందజేయడానికి గాంధీ భవన్‌కు వెళ్లిన నాకు కండువా కప్పి, నేను కూడా మళ్లీ పార్టీలో చేరినట్లుగా మీడియాలో ప్రచారం చేయడం జరిగింది. నేను ఎప్పటికీ కాంగ్రెస్ వాదినే కానీ, ప్రస్తుతం నా వయస్సు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండదలుచుకున్నాను. పార్టీలో నా చేరికకూ, నా కుమారుడు సంజయ్ టికెట్‌కు ముడిపెట్టడం భావ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, సంప్రదాయాలు, ప్రజామోదం మేరకే పార్టీ టికెట్ల కేటాయింపు జరుగుతుందన్న విషయం మనకు తెలియనిది కాదు. ఆరోగ్య రీత్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న వివాదాల్లోకి లాగొద్దని విజ్ఞప్తి చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో నేను మళ్లీ చేరానని భావిస్తే ఈ లేఖను నా రాజీనామాగా భావించి, ఆమోదించవల్సిందిగా కోరుకుంటున్నాను' అని డీఎస్ తన లేఖలో రాసుకొచ్చారు.

డీఎస్ సతీమణి లేఖలో ఇలా..!

'ఇగో డీఎస్ గారి రాజీనామా! ఇది రాజకీయాలు చేసే సమయం కాదు.. ఆయన్ను పార్టీలో చేర్చుకునే పద్ధతి కూడా ఇది కాదు. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి, పక్షవాతం కూడా వచ్చింది. దయచేసి మీ రాజకీయాలకు ఆయన్ను వాడుకోవద్దు. మీరు నిన్న పెట్టిన ఒత్తిడికి ఆయనకు రాత్రి ఫిట్స్ కూడా వచ్చింది. కాంగ్రెస్ వాళ్లకు చేతులు జోడించి దండం పెడుతున్నా.. ఇంకోసారి ఇటువైపు రాకండి. ఈ వయసులో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను ప్రశాంతంగా బతకనీయండి' అని డీఎస్ సతీమణి కాస్త ఘాటుగానే లేఖ విడుదల చేశారు. లేఖతో పాటు అటు డీఎస్.. ఇటు విజయలక్ష్మి వీడియోలు కూడా రిలీజ్ చేశారు.

మొత్తానికి చూస్తే.. 24 గంటల వ్యవధిలోనే డీఎస్ కుటుంబంలో ఏం జరిగిందో తెలియట్లేదు కానీ.. సడన్‌గా ఆయన రాజీనామా మాత్రం తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చే జరుగుతోంది. కాగా.. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండాలని డీఎస్ నిర్ణయించుకున్నట్లు దీన్ని బట్టి చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. ఈ రాజీనామాపై కాంగ్రెస్ పెద్దలు ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాల్సిందే మరి.

ఉండవల్లి శ్రీదేవి పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు ఆందోళన

-ఎమ్మెల్యే ప్రచార వాహనాన్ని బలవంతంగా తీసుకెళ్లారు.వైసీపీ నేతలు

గుంటూరు మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పార్టీ కార్యాలయం వద్ద తాడికొండ వైసీపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే ప్రచార వాహనాన్ని వైసీపీ నేతలు (జఅఖ ఒవజీటవతీబ) బలవంతంగా తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో తాము చందాలు వేసుకుని శ్రీ దేవిని గెలిపించామంటూ ఆగ్రహం చేశారు. ఆఫీసులో ఉన్న ప్రతి వస్తువు తమవేనని.. రుజువులు ఉన్నాయన్నారు. ఆధారాలు చూపించి అన్ని వస్తువులూ తీసుకు వెళ్తామన్నారు. పార్టీకి, కార్యకర్తలకు నమ్మక ద్రోహం చేసిందని నినాదాలు చేశారు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఒక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకున్నప్పటి నుంచి కూడా వైసీపీ నేతలు, కార్యకర్తల నుంచి శ్రీదేవి ప్రతిఘటనను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పటికే ఓ సారి ఆమె పార్టీ ఆఫీసుపై దాడి జరిగింది. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు వారం ముందే నాపై కథనాలను వండి వార్చారు. అది సీక్రెట్ బ్యాలెట్. నేను ఎవరికి వేశానో టేబుల్ కింద కూర్చుని చూశారా? లేకుంటే స్పెషల్‌గా కెమేరాలు ఏర్పాటు చేశారా? కేటాయించిన ప్యానెల్‌లో జనసేన ఎమ్మెల్యే.. విశాఖ, కాకినాడ అసంతృప్త ఎమ్మెల్యేలు లేరా? వారిలో ఎవరైనా క్రాస్ చేసి ఉండొచ్చుగా! కనీసం నోటీసైనా ఇవ్వకుండా సస్పెండ్ చేస్తారా? కరోనా కాలంలోనూ పార్టీ కోసం పనిచేసిన నాకు సస్పెన్షన్ బహుమతిగా ఇచ్చారు. కుక్కను చంపాలంటే పిచ్చిదనే ముద్ర వేసినట్లుగా చేశారు. త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తా. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను డబ్బులు తీసుకున్నానని చెబుతున్న వైసీపీ గూండాలు.. కాణిపాకం దేవాలయం, అమరావతి మట్టిపైన ప్రమాణం చేయడానికి సిద్ధమా' అని సవాల్ విసిరారు.

గ్రీవేన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్

ఖమ్మం,మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): గ్రీవేన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే"ను పురస్కరించుకుని ఐడిఓసిలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ,ఆయా శాఖాధికారు లకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు.ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బెతుపల్లి-గంగారాం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ కమిటీ సభ్యులు తమకు బెతుపల్లి చెరువులో చేపలు పట్టుకొనుట కు అనుమతికై కోరగా, జిల్లా మత్స్యశాఖ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం పేరుపల్లి సూర్యతండాకు చెందిన సిహెచ్. హచ్చి తాను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామం నుండి జి. వెంకటేశ్వర్లు తాను సర్వే నెం.64లో 2ఎకరాల భూమికి సంబంధించి ధరణి మిస్సింగ్ సర్వే నెంబర్ కొరకు అప్లై చెందిన దరఖాస్తు తొలగింపుకు దరఖాస్తు చేయగా,ధరణి కోఆర్డినేటర్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా గ్రామం నుండి కాసిమల్ల జ్యోతి,తనకు రేషన్,ఆరోగ్యశ్రీ కార్డులు లేవని,తన బాబుకు గుండెలో రంధ్రాలు ఉన్నట్లు, చికిత్స భరించే స్థోమత లేదని ధ్రువీకరణ కు కోరగా, జిల్లా రెవిన్యూ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.స్థానిక రోటరీ నగర్ నుండి అమృతం సూర్యకాంతమ్మ తమకు మంజూరైన స్వాతంత్ర్య సమరయోధుల కోటా భూమిని ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ రఘునాథపాలెంను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కొణిజేర్ల నుండి ఎస్. ఉమాదేవి, తనకు వివాహం అయి 12 సంవత్సరాలు అయినాయని, రేషన్ కార్డులో పేరు చేర్చుటకు కోరగా, జిల్లా పౌరసరఫరాల అధికారిని తగుచర్యకై ఆయన ఆదేశించారు.మధిర మండలం మాటూరుపేట గ్రామం నుండి ఆర్.దాసు, తనకు చెందిన సర్వే నెం.705/అలో 0.30 కుంటల భూమి పాస్ బుక్ డాటా సవరింపుకు దరఖాస్తు చేయగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.కొణిజేర్ల మండలం ఎల్లన్ననగర్ గ్రామవాసులు పోడు భూముల సర్వే గురించి దరఖాస్తు చేయగా, జిల్లా అటవీశాఖ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం రొంపిమళ్ల జాలిముడి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు జాలిముడి ప్రాజెక్ట్ కాల్వలో పిచ్చి చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేయించుటకు దరఖాస్తు చేయగా, జిల్లా నీటి పారుదలశాఖ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణ 20వ వార్డ్ కౌన్సిలర్ గుగులోతు లక్ష్మీబాయి,8వ వార్డ్ కౌన్సిలర్ కన్నెగంటి సునీతలు తమ వార్డుల్లో డ్రైన్లు,సిసి రోడ్లు,వైకుంఠ దామాల కొరకు నిధుల మంజూరుకు కోరగా,పీఆర్ ఇఇని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.స్థానిక మామిళ్లగూడెం నుండి బి.శ్రీదేవి తనకు ఉద్యోగం ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా,జిల్లా సంక్షేమ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జ

యువత వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

-వ్యక్తిత్వ వికాస నిపుణులు జక్కని రాజు

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): యువత వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జక్కని రాజు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల, అగ్రహారం వారు మారుపాక గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మూడవ రోజు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి దూరంగా ఉండి మంచి అలవాట్లని అలవర్చుకొని మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. యువత మానసిక అనంతరాలను అధిగమించినప్పుడే విజయాలను సాధించడం అవుతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితానికి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కృషి చేసి ఆ లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టరు తిరుకోవెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ (బాలురు) వాలంటీర్లు మూడవ రోజు మారుపాక రైతు గ్రామంలోని 8వ, 10వ వార్డుల్లో రహదారులను, పరిసరాలను శ్రమదానంతో శుభ్రపరిచారు.

రెండవ యూనిట్ బాలికల విభాగం) వాలంటీర్లకు ప్రముఖ యోగా శిక్షకులు ఉపేందర్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ నీలం శ్రీనివాసులు, వై.నారాయణ, దీపిక, సుమారు 80 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అశోక్‌బాబు తల్లి కోటమ్మ భౌతికకాయానికి జగన్ శ్రద్ధాంజలి

అమరావతి, మార్చి 27కం:వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తల్లి కోటమ్మ భౌతికకాయానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి తాడేపల్లి నుంచి ప్రకాశం జిల్లా కారుమంచి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఆయన అశోక్‌బాబు తల్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అశోక్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ముఖ్యమంత్రి వారికి ధైర్యం చెప్పారు. సీఎం వెంట మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించాలి.. మంత్రి గంగుల

కరీంనగర్, మార్చి 27: శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఎలాంటి అవాంతరాలు కలగకుండా ఘనంగా నిర్వహించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 28నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు జరగబోయే శ్రీరామనవమి జాతర బ్రహ్మోత్సవాలపై సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం హుజురాబాద్ ఆర్డిఓ హరి సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, కలెక్టర్ ఆర్ వి కర్ణన్, సిపి సుబ్బారాయుడుతో కలిసి రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి శాలువాతో సన్మానించి దేవుని చిత్రపటాలని అందజేశారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి గంగుల మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయంగా పేరు పొందిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ రాముని కళ్యాణాన్ని ఎలాంటి ఆవాంతరాలు కలగకుండా స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించాలని, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గత సంవత్సరం స్వామివారిని తీసుకొచ్చేటప్పుడు తోపులాట జరిగిందని,

ఈసారి అలా జరగకుండా భారీగేట్లు ఏర్పాటు చేయాలని, పోలీస్ సిబ్బంది పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది భక్తులకు మందులు పంపిణీ చేయాలని, రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి జాతర ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఎప్పటిలాగే జమ్మికుంట రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేస్తున్న రైస్ మిల్లర్లకు అభినందనలు తెలిపిన మంత్రి గంగుల, స్వామి కళ్యాణాన్ని వీక్షించడానికి 50 వేలకు పైగా భక్తులు వస్తారని, వారికి కావలసిన మంచినీటి సౌకర్యం టాయిలెట్స్, శానిటేషన్ ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అలాగే మొబైల్ టాయిలెట్స్ కరీంనగర్ నుండి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి వాళ్ళు భక్తులు క్యూ లైన్ లో వచ్చే విధంగా భారీ గేట్లు ఏర్పాటు చేయాలన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తామని, మొబైల్ టాయిలెట్స్ ను పంపిస్తామన్నారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంగా పోటాపోటీగా ఫ్లెక్సీలు పెట్టుకోకూడదని, దేవునికి సంబంధించిన భక్తులు మాత్రమే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆలయంలో జాతర పనుల కోసం ఫండ్స్ లేవని ఎమ్మెల్సీ, మంత్రి గంగుల కమలాకర్ కు తెలుపగా, ఏమైనా డిమాండ్స్ ఉంటే కలెక్టర్ కు రిపోర్ట్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ బి వాళ్ళు గతంలో చేసిన పనులకే బిల్లులు రాలేదని, ఇప్పుడు ఎలా చేస్తామని తెలుపగా వెంటనే కలెక్టర్ కర్ణన్ పాత బిల్లు సాంక్షన్ చేస్తూ జరగబోయే పనులకు డబ్బులు ఇస్తానని హామీ ఇచ్చారు. సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ.. కల్యాణానికి వచ్చే భక్తులకు పార్కింగ్, రవాణా సౌకర్యం, బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వనీ తరపున ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేస్తారని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ? గత సంవత్సరం తోపులాట జరిగిందని, వీఐపీ పాసులు ఇచ్చేటప్పుడు చూసి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, సిపి సుబ్బారాయుడు, డిసిపి శ్రీనివాస్, ఏసీబీ వెంకటరెడ్డి, ఎంపీపీ సరిగా రెడ్డి పావని వెంకటేష్, దేవాదాయ శాఖ ఏ.సీ ఏ చంద్రశేఖర్, ఆలయ నిర్వహణ అధికారికంగా సుధాకర్, సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ దంసాని విజయ లతోపాటు పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఐటీ పరీక్షలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చొక్కా రామయ్య లక్ష్మీబాయి ఐఐటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఐఐటీ పరీక్షల్లో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.

పాఠశాలలో చెందిన పదవ తరగతి విద్యార్థి ఫణిశ్వర్ స్టేట్ థర్డ్ ర్యాంకు,

తొమ్మిదవ తరగతి చదువుతున్న దీక్షిత

స్టేట్ సెవెంత్ ర్యాంక్, సాత్విక స్టేట్ నైన్త్ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వస్సియ, డైరెక్టర్ ఫస్సి వుల్లా, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

గుర్తు తెలియని వాహనం చనిపోయిన కుటుంభానికి ఆర్థిక సహాయం

మెదక్, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి):గుర్తు తెలియని వాహనం ప్రమాదం చేసి పారిపోయిన సందర్భంలో చనిపోయిన కుటుంభానికి ఆర్థిక సహాయం అందించుటకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రమేష్ పోలిసు అధికారులకు సూచించారు. ఇలా గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 1, 2022 నుంచి మోటార్ ప్రమాదాల పథకం-2022 క్రింద జనరల్ ఇన్సూరెన్స్కం కౌన్సిల్ ద్వారా నష్టపరిహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అందులో భాగంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసిందని అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 2 లక్షల ఆర్థిక సహాయం, గాయపడిన వారికి రీ-ఇంబర్సిమెంట్ పద్ధతిన తక్షణ వైద్య చికిత్స అందించాలని అన్నారు. చనిపోయిన ప్రతి బాధిత కుటుంబానికి మాసంలోగా ఆర్థిక సహాయం అందించేలా పోలిసు అధికారులు ఎఫ్.ఐ.ఆర్., పోస్ట్ మార్టం నివేదిక, నామినీ లేదా వారసుల దరఖాస్తు, బ్యాంకు వివరాలు తదితర అన్ని సేకరించి కమిటీలో సమర్పించాలని, కమిటీలో ఆమోదం పొందిన పిదప మంజూరుకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ డిఎస్పీ సైదులు, తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్.డి.ఓ. కార్యాలయాల నుండి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకారమందిస్తా : ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్, మార్చి 27: సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామ పరిధిలోని పొట్ల గుట్ట పై దేవధాయ శాఖకు చెందిన 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చీమన్ పల్లి, హుస్సేన్ నగర్ గ్రామాలలో మా ఇంటి కులదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం తన చేతుల మీదుగా శంకుస్థాపనలను జరిపించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంకటే శ్వరస్వామిని స్మరించుకుంటానని తెలిపారు. హుసేన్ నగర్ గ్రమంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంకు సంబంధించి తన పూర్తి సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గోవర్ధన్ బ్రాహ్మగారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గోవర్ధన్ ను హుస్సేన్ నగర్ వీడీసీ సభ్యులు, జాగృతి కార్యకర్తలు శాలువ, పూల మాలతో సత్కరించారు. ఈ కార్యమాలలో జడ్పీటీసీ మాన్సింగ్, సిరికొండ సొసైటీ చేర్మెన్ గంగారెడ్డి, నిజామాబాదు రూరల్ జాగృతి కన్వీనర్ సాయిచరణ్, హుస్సేన్ నగర్ సర్పంచ్ లక్ష్మితిరుపతి,ఎంపీటీసీ గోవర్ధన్,తాళ్ల రామడుగు, కొండూర్,

మైలారం గ్రామ సర్పంచులు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీడీసీ చేర్మెన్ తినేటి నర్సరెడ్డి, తూంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్,మండల జాగృతి అధ్యక్షుడు జయనంద్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, మార్చి 27: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఇటీవల మరణించిన నోముల ఆది రెడ్డి అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రా జ పల్లి మొ కేన పెల్లి రాజవ్వ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గుడిసె మనోజ్ కుమార్, గుడిసె అనిల్, గుడిసె తిరుపతి, మహేందర్, దేవేందర్, చందు, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, మహేందర్, వేణు గోపాల్ రెడ్డి ఉన్నారు.

టీటీడీకి కేంద్ర ప్రభుత్వం రూ. 4.31 కోట్లు జరిమానా

న్యూ ఢిల్లీ మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: టీటీడీ కి కేంద్ర ప్రభుత్వం రూ. 4.31 కోట్లు జరిమానా విధించింది. శ్రీవారికి విదేశీ భక్తులు ఆన్ లైన్ ద్వారా నగదు రూపంలో కానుకలు పంపుతుంటారు. కొందరు భక్తులు తమ వివరాలు తెలుపకుండా గోప్యత పాటిస్తూ ఉంటారు. ఇలా వివరాలు వెల్లడించని వారి నుంచి సుమారు రూ. 26 కోట్లు వచ్చాయి. ఆ మొత్తాన్ని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా టీటీడీ ఖాతాలో జమ చేయకుండా మూడేళ్లుగా పక్కన పెట్టేసింది. దీంతో సమస్యను పరిష్కరించాలని టీటీడీ కేంద్రానికి లేఖ రాసింది. ఈ లేఖలను అందుకున్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ టీటీడీకి 2019 సంవత్సరానికి రూ. 1.014 కోట్లు జరిమానా విధించారు. ఈ ఏడాది మార్చి 5న కేంద్ర ఎఫ్‌సీఆర్ఏ విభాగం వార్షిక రిటర్న్‌లో హుండీలో కానుకలు వేసిన వారి చిరునామాలు లేవని టీటీడీ ఉన్నతాధికారులకు లేఖ రాస్తూ మళ్లీ రూ. 3.19 కోట్లు జరిమానా విధించింది. అంటే మొత్తం రూ. 4.31 కోట్ల జరిమానా విధించింది. ఈ మొత్తం వ్యవహారంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ (ట్వీట్ ఇప్పుడు సంచలనంగా మారింది. బీజేపీ ని దుయ్యబడుతూ ఇదేనా ఓ ఆధ్యాత్మిక సంస్థతో కేంద్రం వ్యవహరించడం అంటూ ప్రశ్నించారు.

కల్లుబాబా దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి మార్చి 27 (నేటి నిజం ప్రతినిధి) నారాయణఖేడ్ నియోజకవర్గం ఎడ్ల రేగడి తాండలో కల్లుబాబా దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు.

ఇవాళ జ్వాలాముఖి అమ్మ వారి దేవాలయం ప్రారంభోత్సవంతో పాటు కల్లు బాబా రాంనింగ్ బాబా మాన్సింగ్ బాబా విగ్రహాల ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో కరెంటు ఉండేది కాదు వ్యవసాయానికి నీళ్లు ఉండేది కాదు కానీ నేడు 24 గంటలు కరెంటుతో పాటు ఇపుడు ఎకరానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం కూడా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. అంతేకాదు అదృష్టం బాగాలేక రైతు చనిపోతే ఆ కుటుంబానికి రైతు బీమా పథకం క్రింద 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కేసీఆర్ ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. అనేక సంక్షేమ పథకాలతో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా ఉందన్నారు.

తమిళనాడు తరహాలో రిజర్వేషన్ ఇయ్యాలని మనం కూడా కొట్లాడుతున్నాం, ఢిల్లీలో మన ఎంపీలు కొట్లాడుతున్నారు ఇక్కడ కూడా ఎస్టీలకు రిజర్వేషన్ కావాలని పోరాటం చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హుండీ, డిపాజిట్ల ద్వారానే టిటిడి సగం ఆదాయం

-రూ.4,411.68 కోట్లతో వార్షిక బడ్జెట్

-టీటీడీ రూ.2,581 కోట్లు... ఆదాయం హుండీ ఆదాయం

తిరుపతి మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శ్రీవారి హుండీ ఆదాయం, వివిధ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లపై వడ్డీలే టీటీడీకి ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. ఇటీవల టీటీడీ ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెటే ఇందుకు నిదర్శనం. రూ.4,411.68 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ రూ.2,581 కోట్లు... అంటే సగం ఆదాయం హుండీ, డిపాజిట్ల ద్వారానే వస్తుందని పేర్కొంది. కొవిడ్ ముందువరకూ టీటీడీకి హుండీ ద్వారా ఏడాదికి రూ.1,000 కోట్ల నుంచి రూ.1,200 కోట్లు వచ్చేవి. ఇందులో భాగంగానే 2022-23 వార్షిక బడ్జెట్‌లోనూ టీటీడీ రూ.1,000 కోట్ల ఆదాయం సమకూరుతుందని పేర్కొంది. అయితే ఊహించని విధంగా గడిచిన ఏడాదిలో రూ.1,613 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది. హుండీ ఆదాయం కొవిడ్ అనంతరం రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు పెరిగింది. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జనవరి 2న రూ.7.68 కోట్లు లభించాయి. ఈ క్రమంలోనే రానున్న ఏడాదికి రూ.1,591 కోట్ల హుండీ ఆదాయం సమకూరుతుందని టీటీడీ భావిస్తోంది. మరోవైపు వివిధ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లపై వచ్చే వడ్డీ రూ.668.51 కోట్లు ఉంటుందని టీటీడీ అంచనా వేసింది. కొవిడ్ అనంతరం పెరిగిన వడ్డీ ధరలతో ఏకంగా రూ.813 కోట్లు లభించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.990 కోట్ల వడ్డీ వస్తుందని టీటీడీ అంచనా వేసింది. మరోవైపు ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.365 కోట్లు వస్తుందని గత బడ్జెట్‌లో అంచనా వేయగా, ఏకంగా రూ.500 కోట్లు లభించాయి.

అలీబాబా అరడజను దొంగలకు మోడీ రక్షణ-కూనంనేని

మహబూబ్‌నగర్, మార్చి 27: భారతదేశంలో ప్రజల సంపదను దోచుకుంటున్న ఆలీబాబా అరడజను దొంగలను ప్రధాని నరేంద్ర మోడీ రక్షిస్తున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ లాంటి సంస్థలను దోచుకుంటున్న కార్పొరేట్ వ్యాపారులకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం పుట్టకముందే ఈ దేశంలో హిందూ మతం ఉందని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న ఈ దేశంలో మతం పేరుతో కలుషితం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కులాల పేరుతో, మతాల పేరుతో విభజించి పాలిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ దేశంలో కార్పొరేట్ వ్యాపారులు అత్యధికంగా నిధులు ఇస్తున్నది ఒక బీజేపి పార్టీకేనని, వారి కోసమే మోడీ ధన పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో మాత్రమే బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిందని, మిగతా రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం ద్వారా, వేధించడం ద్వారా బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చేసి, ప్రజల నుండి దోపిడీ చేసి దోచుకుంటున్న వారిని దేశభక్తుల్లా చిత్రీకరించడం అన్యాయమన్నారు. ఎనిమిదేళ్ల క్రితం 6వేల కోట్లు ఉన్న ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ నేడు ప్రపంచంలో రెండో స్థానానికి ఎలా ఎదుగుతదని ప్రశ్నించారు. ప్రభుత్వ సంపాదన దోచుకొని స్వేచ్ఛగా విదేశాలకు పారిపోతున్న వారిని ఏమి చేయలేని మోడీ ప్రభుత్వం భారత దేశంలో ప్రశ్నిస్తున్న వారిని చట్టసభల నుంచి బహిష్కరించడం అన్యాయమన్నారు. దేశంలో జరుగుతున్న మొత్తం వ్యవహారంపై జేపీసీ వేసి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులకు చట్టసభల్లోకి వెళ్లడానికి బలం లేకపోయినా ప్రజలకు అన్యాయం చేసే పార్టీలను ఓడించే సత్తా ఉందని ఇప్పటికే రుజువైందని తెలిపారు. తెలంగాణలో పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లౌకికవాదాన్ని వ్యతిరేకించే పార్టీలతో స్నేహం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో అలాంటి వారికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, మాజీ జిల్లా కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్, ప్రస్తుత కార్యదర్శి బాలకిషన్, గద్వాల జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు, సురేష్, రాము, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

హలో బిసి చలో ఢిల్లీ...పోస్టర్ రిలీజ్

ములుగు మార్చ్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేపట్టినటువంటి హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అంటూ ములుగు జిల్లాలో హలో బీసీ చలో ఢిల్లీ వాల్ పోస్టర్లను విడుదల చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ బట్ట మురళీకృష్ణ, అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు సాధనకై ఢిల్లీ జంతర్ మంతర్ లో ఏప్రిల్ 3,4న ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని ములుగు జిల్లా బీసీ నాయకులు బీసీ కులాల వారందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అఖండ భారతం మంటే బీసీ పేద కులాలు ఆకలితో అలమటించడమేనా అని మురళీకృష్ణ అన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని చట్టసభలో 50% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని మురళీకృష్ణ కేంద్ర రాష్ట్రాలపై మండిపడ్డారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో అగ్రకులాలకు పాలకులు. ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేశారు కానీ బీసీలను అభివృద్ధి చేయకుండా అట్టడుగులకు తొక్కి వేస్తున్నారని అన్నారు 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బీసీ పార్లమెంటు సభ్యులు కూడా లేరని అలాగే 545 లోక్సభ సభ్యులలో బీసీలు కేవలం 96 మంది మాత్రమే ఉన్నారని ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎక్కడ కనిపిస్తుందని ఆయన అన్నారు

తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 22 జిల్లాల నుంచి ఒక్క బీసీ శాసనసభ్యులు లేరు రాష్ట్రంలో 112 బీసీ కులాలు ఉండగా 14 కులాలు ఇంతవరకు ఆ అసెంబ్లీ గడప తొక్క లేదు అని ఆయన అన్నారు ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదేలా ప్రజాస్వామ్యం అవుతుందని అన్నారు 52 శాతం జనాభా గల బీసీలకు ప్రాతినిధ్యం ఏది అని ఆయన మండిపడ్డారు.

బీసీలు ఓట్లు వేయడానికెనా అని ఆయన అన్నారు ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిందనీ ఆయన ధ్వజమెత్తారు. బీసీల హక్కుల కోసం ఎన్ని పోరాటాలు చేయడానికి కైనా సిద్ధంగా ఉన్నామని 54 శాతం జనాభా గల బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డపల్లి రఘుపతి,ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంగం నాయకులు మంచర్ల నాగేశ్వరరావు,ప్రొఫెసర్ కూరపాటి లక్ష్మీనారాయణ ముంజల బిక్షపతి గౌడ్ బిసి ములుగు జిల్లా జాతీయ సంక్షేమ సంఘం మహిళా నాయకులు ఝాన్సీ,లక్ష్మి పాల్గొన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74,Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.